Reg. No. 1118 315826 వెలివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder K NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 30-8-43 No. 127

పోలెండులో జర్మను అత్యాచారాలు: బ్రిటిష్ హెచ్చరిక

లండను, ఆగస్టు 29:—

పోలెండులో జర్మనీవారు చేయుచున్న ఘోరఅమానుష కార్యములనుగూర్చి బ్రిటిషుప్రభుత్వమువారు నేటిరాత్రి ఈ క్రింది ప్రకటన గావించుచు, అత్యాచారాలకు బాధ్యులైన జర్మనులు కఠినంగా శిక్షింపబడగలరని హెచ్చరించిరి.

పోలెండును జయించిన జర్మనీవారు ఆ దేశములో చేయుచున్న అమానుష కార్యముల విషయమై బ్రిటిషుప్రభుత్వమువారికి నమ్మకమగు వార్తలు చేరినవి. 1942 సం॥ కరత్కాలము లగాయతు బయాలిస్టాక్ రాష్ట్రమునుండి దక్షిణమున బగ్ నదివరకు విస్తరించియున్న ప్రాంత ప్రజలనందరిని వెడలగొట్టివేసిరి. 1943 సం॥ జులైలో లూబిన్ రాష్ట్రములోగూడ నిట్టిచర్యలే గైకొనిరి ఈ రాష్ట్రములో వేలకువేలు ప్రజలను తమనివాసములనుండి వెడలగొట్టిరి. లేదా నాశముచేసిరి. ఈ పనులుకొనసాగించుటలో జర్మనులు విశేషమైన క్రూరత్వము జూపుచున్నారు. చాలా మందిని ఎక్కడివారినక్కడ చంపివేయుచున్నారు. తక్కినవారిని యితరులనుండి వేరుచేయుచున్నారు. 14-50 సంవత్సరముల మధ్యవారిని జర్మనీలో పనులుచేయుటకై తీసికొనిపోవుచున్నారు. కొంతమంది పిల్లలను ఎక్కడివారినక్కడ చంపుచున్నారు. తక్కినవారిని తల్లిదండ్రుల నుండి వేరుచేసి జర్మనులుగా పెరుగుటకు జర్మనీ పంపుచున్నారు. లేదా పోలెండులో నివాస మేర్పరుచుకొన్న జర్మనుల కమ్మివేయుచున్నారు. లేదా స్త్రీలతోను, ముసలివారితోను కాన్సెంట్రేషను క్యాంపులకు పంపుచున్నారు. ఇట్టిపనులు చేయుచున్నవారిని, ఇట్టిపనులను ప్రోత్సహించుచున్నవారిని శిక్షించుటయే తమ దృఢసంకల్పమని బ్రిటిషుప్రభుత్వము బహిరంగముగా ప్రకటించుచున్నారు. జర్మనీతో అంత్యపరిష్కారము జరుగునప్పుడు ఈ ఘోరకార్యములన్నియు పరిగణింపబడును. హిట్లరు ఘోరరాక్షస నిరంకుశత్వము రూపుమాయువరకు జర్మనీతో జరుగుచున్న యుద్ధము తీవ్రముగా కొనసాగింపబడును.

అమెరికా ప్రభుత్వప్రకటన

వాషింగటను, ఆగస్టు 29:—

పోలెండులో జరుగుచున్న జర్మను అత్యాచారములు విషయమై బ్రిటిషుప్రభుత్వము గావించిన ప్రకటనను అమెరికా ప్రభుత్వ స్టేట్ డిపార్టుమెంటువారుగూడ నేడు గావించిరి.

స్వీడెనుకు జర్మనీ బెదిరింపు

బర్లిను, ఆగస్టు 29:—

స్వీడెనుకు సంబంధించిన రెండు బెస్తనావలను జర్మనులు ముంచినందుకు స్వీడెను దేశపు పత్రికలు ఘాటుగా వ్రాసినవి. స్వీడెను ప్రభుత్వము అసమ్మతి తెలిపెను. అందుకు జర్మనీ ప్రత్యుత్తరం—"ఇతరుల నావలు తిరుగకూడదని జర్మనులు నిషేధించిన సముద్రప్రాంతమున, ఈ బెస్తనావలు రెండుసార్లు కనబడెను. మొదటిసారి ఈ నిషిద్ధప్రాంతమునుండి వెడలిపోవలసినదని హెచ్చరిక చేసితిమి. రెండవసారి కాల్చితిమి ఇచ్చట తటస్థనావల నిహారము తాటస్థ్య ధర్మమునకు విరుద్ధము, మిత్రమండలికి సహాయకరము."

ఈ ప్రత్యుత్తరమును జర్మనీ, స్వీడెను దేశపు రాయబారిద్వారా తెలియజేసెను.

జర్మనీబెదిరింపు

జర్మనుప్రభుత్వ వార్తాసంఘము స్వీడెను దేశమును గట్టిగా ఇట్లు హెచ్చరించినది: "బెస్తనావల దాడులనుగురించి స్వీడెను పత్రికలు బాధ్యతారహితమగు వ్రాతలు వ్రాసినవి. ఇంతవరకు జర్మనీ సహనము వహించినది. అదర్శములు అతిశయోక్తులు ప్రకటించుట కట్టిపెట్టనియెడల ఇక ఊరకుండజాలదు.

స్వీడెనుదేశంపైఆదివారము జర్మను విమానాలు కనుపించుటకల్లా విమానధ్వంసకఫిరంగులు గుండ్లు ప్రేల్చెను.

బర్లిను ప్రజలు వెళ్లిపోకుండా నిర్బంధము ఉత్తరువు

మాడ్రిడ్, ఆగస్టు 29:—

విమానదాడుల ఉపద్రవమునకు భయపడి ప్రతిరోజు సాయంత్రము అనేకమంది ప్రజలు బర్లిను నగరమునుండి పారిపోవుచున్నారు. ప్రజలందరు నగరమును వదలిపోకుండునట్లు ఆటంకపరుచుటకుగాను అధికారులు రాసుఖాళీచేసి తెల్లులు పిల్లలుతప్ప యితరులెవరు చీకటిపడ్డతరువాత యిండ్లునిదిలి బయట రాకూడదని ఉత్తరువు చేసియున్నారని "యా" అనే వార్తాపత్రికయొక్క బర్లిన్ విలేఖరి తెలుపుచున్నాడు.

కౌంటు కియానో

ఇటలీ నుండి తప్పించుకొనిపోయెను

లండను, ఆగస్టు 29:—

ఇటలీ మాజీ విదేశాంగమంత్రియు, మనుమరాలి అల్లుడును అగు కౌంటు కెయానో మొనందరి తన యింటినుట్టు కాపలాయున్న పోలీసు పహరాజవానులకన్నుగప్పి యొక్కడికో తప్పించుకొని పోయెనని నేడు జర్మను ఓవర్ సీస్ రేడియో ప్రకటించెను.

భార్యతోను ముగ్గురు పిల్లలతోను కౌంటు కెయానో తప్పించుకొని పోయెనని జర్మను రేడియో తరువాత తెలిపెను.

నేటిరాత్రి జర్మన్ రేడియో మిలన్ పత్రికయగు కారీల్ డెలాసెరావండి ఉల్లేఖించుచు యిట్లు చెప్పెను:—

బుధవారం ఉదయము కౌంటుకెయానో తన యింటి కిటికీవద్ద నగపడెను. నిన్న ఉదయము 8-45 కు కెయానో భార్య యింటి వదలి వీధి చివరకువెళ్లి, ఎవరికోసమో కనిపెట్టుకొని యున్నదానివలె నక్కడ కౌంటుకాలముండి మరల యింటికి వచ్చి కొంతసేపటికి పిల్లలతో సదృశ్యమయ్యెను. కౌంటు కెయానోగూడ తప్పించుకొని పోయెనని ఉదయం 9 గంటలకు స్పష్టమయ్యెను. ప్రభుత్వులై శాపలాకాలుచున్న పోలీసుల కన్నులుకప్పి ఆయనయెట్లు తప్పించుకొని పోయెనో తెలియుటలేదు. మారువేషము వేసికొని ఆయన తప్పించుకొని పోయెనని ఊహింపబడుచున్నది.

డెన్మార్కులో జర్మను పరిపాలన

డెన్మార్కురాజూ, ప్రభుత్వాధికారులునిర్బంధంలోవున్నారు?

డేవిషు నౌకాదళపు సాహసచర్య

లండను, ఆగస్టు 29:—

సైనికావసరపరిస్థితు లేర్పడిన వనుసెపముతో జర్మనులు డెన్మార్కుదేశపు పరిపాలనను తమవశము చేసికొనిరి. ఈ ఉత్తరువును అమలుపరచుచు జర్మనుసైనికాధికారి చేసిన ప్రకటన:—

"డెన్మార్కులో మిత్రమండలివారి ఏజెంటులు కలవరము బయలుదేరదీయుచున్నారు. అచ్చట గల మాసేనకు దురవస్థ కల్పించుటే ఆ కలవరముల ఉద్దేశ్యము. వాటిని అణచి శాంతిక్రమములను స్థాపించు సమర్థత డెన్మార్కు దేశీయప్రభుత్వమునకు లేదని ఇటీవలి సందర్భముల ఈ బాగా ఋజువైనది. కనుక సైనికముగా అత్యవసర పరిస్థితు లుదయించినట్లు ప్రకటించి ఆ భారమును మేమే వహింపవలసి వచ్చినది. ఈ ప్రకటన డెన్మార్కు దేశమున కంతటికి వర్తించును.

జర్మనుల ఉత్తర్వులే శాసనములు

డెన్మార్కు ప్రభుత్వోద్యోగు లిదివరకు వలెతమ ఉద్యోగధర్మములను నిర్వర్తించుచుండవలెను. జర్మను అధికారులు చెప్పిన పని చేయవలెను.

దేశములో ఎక్కడను 5 గురికంటె ఎక్కువమంది ఒకచోట కూడరాదు. చీకటి పడినతర్వాత నాటకశాలలు ఇతరవినోద స్థలములు మూసివేయవలెను. రాత్రిపూట వీధులలో బజ్జలుడవకూడదు.

తంతితపాలాఫీసులను జర్మను అధికారులు తప్ప ఎవ్వరూ ఉపయోగించరాదు.

సమ్మెల నిషేధము-మరణశిక్షఅమలు

ఏవిధమైన సమ్మెను మేము అనుమతింపము. అందులో మా సేనలపనికి ఆటంకము కల్పించునట్లు సమ్మెలను పురికొల్పినవారు సాధారణముగా మరణశిక్షకు పాత్రులు కాగలరు.

ఈ ప్రకటనలో తెలిపిన ఆజ్ఞలను మీరి వర్తించువారిని జర్మను సైనిక కోర్టులు విచారించి శిక్షించును. రగురు కన్న ఎక్కువమంది గుమిగూడినను తిరుగబాటు చేసినను చెల్లాచెదరు చేయుటకు మా సైనికబలమును నిర్దాక్షిణ్యముగా ఉపయోగించగలము.

మా కట్టుబాట్లకు లోబడి నడచుకొను దేశీయుల ప్రాణమునకు ఆస్తికి ఎట్టి నష్టమును కలుగదు."

రాజుగారి అరెస్టు?

డెన్మార్కు రాజగు క్రిస్టియనుగారిని జర్మనులు అరెస్టుచేసి కోపెన్‌హాగనుకు 10 మైళ్ల ఉత్తరమున సోర్గెన్‌ఫ్రికోటలో ఉంచిరనియు, మిగత ప్రభుత్వాధికారులు కూడ నిర్బంధమునం దున్నారనియు స్వీడెనుకు వార్తలు వచ్చినవికాని ఈ వార్త లింకను ధృవపడలేదు. జర్మనువశమునందున్న డెన్మార్కు రేడియో, జర్మనుల క్రొత్త శాసనములనుపరించి నడచుకొనవలెననియు, నితిగతులు మారినవని తెలిసికొనుట మేలనియు ప్రజలను మందలించినది. ముఖ్యపట్టణమగు కోపెన్‌హాగనులో పెద్దబాటలన్నిటిలో జర్మనుటాంకు సమూహములుతిరుగుచున్నవి. మూడు నాలవమీద క్రొత్తగా జర్మను సేన, టాంకులు వచ్చి కోపన్‌హాగనులో దిగినవి.

డెన్మార్కులో అతివ్యాప్తమగు నమ్మె?

డెన్మార్కు ప్రభుత్వము రాజీనామా యిచ్చివేయవలెనని ప్రభుత్వాధికారులను జర్మనులు నిర్బంధించిరనియు, జర్మనుల చర్యకు ఏవగింపు తెలుపుటకై కార్మికజనము అన్నిచోట్లను పనిమానివేయవలెనని యు డెన్మార్కునుండి స్వీడెనుకు వచ్చినవారి ద్వారా తెలియుచున్నది. డెన్మార్కు పౌరులు కొందరు తప్పించుకొని స్వీడెను చేరుకొన్నట్లే ప్రభుత్వాధికారులలో కొం

(4-వ పేజీ చూడుడు)

'మిగిల్చి అప్పిచ్చు' పద్ధతి: నూరుకోట్ల వసూలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26:—

టైమ్సు ఆఫ్ ఇండియా ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

దేశములోని ప్రజలందరును తాము ఆర్జించినద్రవ్యంలో అదాచేసి గవర్నమెంటుకు అప్పు యివ్వవలెనని హెచ్చరించుచు దేశమంతటను అన్నిరాష్ట్రాలలోను ఇండియా గవర్నమెంటువారొక తీవ్రప్రచారమును సాగించి రాబోవు మార్చి నెలాఖరుకు రూ 100 కోట్లు వసూలుచేయవలెనని సంకల్పించినూన్నారు. ఈ విధంగా గవర్నమెంటు వారు ద్రవ్యనిధిని ప్రజలవల్ల సేకరించిన మొదట దేశములోని హెచ్చుధర ప్రమాణము మీదనూ గిరాకీలమీదనూ అధిక ద్రవ్యచలామణియునూ కొంతవరకు తగ్గగలదని ఎంచబడుచున్నది. ఈ ద్రవ్యనిధికి పెద్దసాహుకార్లునూ స్వల్పసంపాదకులునూ ద్రవ్యం సమర్పించెటట్లు చెయ్యాలి. స్వల్పపెట్టుబడి బాతుకూడా దీనికి సమర్పించాలి.

క్రొత్తగా రాబోయే పంటను రాబోవు నూసాలలోనే రైతులు బోతకోసి మహసూలు చేసుకుంటారు. అప్పుడు ధాన్యం ధరలు హెచ్చుగా ఉంటాయి. ఆలాభం రైతుపొందుతాడు. యుద్ధానికి పూర్వం దేశంలో ఉన్న ధాన్యంధరలను పంటసరకుల ధరలనుబట్టి లెక్కచూస్తే యిప్పుడు ప్రతిరైతుకు దేశంమొత్తంమీద అప్పటికంటె యిప్పుడు రూ 200 కోట్లు ఎక్కువ మైకం లభిస్తుంది. కాని రైతుకు భూమిశిస్తులు హెచ్చలేదు. బుణాలపట్టీ లేట్లు హెచ్చలేదు. కూలీ రైతుకు యిస్తుడు యీ హెచ్చుధాన్యం ధరలవల్ల హెచ్చుగా చేతికివచ్చేపైకమును గత సంగ్రామకాలంలో వినియోగించినట్లుగానే ఇప్పుడు కూడా వినియోగిస్తాడు.

రైతు సహజంగా ఆ పైకముతో బజారులో విచ్చలవిడిగా అనేక సరకులను కొంటాడు లేదా క్రొత్తభూములను కొంటాడు చాలామంది భూములను కొనుటకు సిద్ధపడే యెడల భూముల వెలలు చాలా హెచ్చును. స్వవ్యవసాయపు పనిముట్లు ధరలున్నుకిరసనాయిలదీపాల వెలలున్నూ హెచ్చును. తన భూములకు ఏర్పడిన హెచ్చు కిమ్మతులను ఆధారప్రమాణంగా తీసికొని అప్పులు చేస్తాడు. కాని యుద్ధానంతరం ధరలు పడిపోగానే, ఆ ఋణముల భారం ఎక్కువై తిరిగిరైతు చిక్కులపాలవుతాడు.

ప్రస్తుతం దేశంలో తయారయ్యే బట్టల సరకులో నూటికి 30 వంతు యుద్ధావసరములకై కావాలి. కాని యుద్ధానంతరం యీ బట్టల సరకు యావత్తు ప్రజలకే అమ్మబడుతుంది. దీనికి తోడుగా పైదేశాలనుండి దిగుమతి అయ్యే బట్టల సరకుకూడా ఉంటుంది. అప్పుడు బట్టలధర చవుక అవుతుంది. రైతులు తమకు తనివితీరినన్ని బట్టలు సరసమైన వెలలకు కొనుక్కోగలచ్చును.

కాబట్టి యుద్ధానంతరం ప్రతిరైతునూ తన అవసరములకై వినియోగించుకొనుటకు తగిన ద్రవ్యాధారము నొకదానిని ఏర్పాటు చేసికోవలెను. ఇదివరలో స్వల్పసంపాదన పరులు నిల్వచేసికొనే ఆదాయద్రవ్యంలో నుంచి సాలీనా గవర్నమెంటుకు రూ 2 కోట్లు అప్పుగా లభించుచున్నది. ఏవిధమైన హెచ్చరిక చేయనక్కర లేకుండానే ఆ మొత్తం ఏటేటా సమకూర్చబడుచున్నది. కాబట్టి యీ విధంగా ప్రజాదాయమును ప్రభుత్వానికి అప్పుగా యివ్వవలెననే విషయములో మరింతగా ప్రజలను పురికొల్పుటకు తగిన తరుణం వచ్చింది. ప్రతి రాష్ట్రీయ ప్రభుత్వమూన్నూ విషయములో తమకు యుక్తమని తోచినరీతిగా స్వతంత్రించి ప్రజాప్రబోధమును సాగించవలెను. ప్రతి రాష్ట్రీయ ప్రభుత్వమునూన్నూ యితర రాష్ట్రీయ ప్రభుత్వములు యీ విషయములో ఏపేమి పద్ధతులను అవలంబించుచున్నవో అందువల్ల ఫలితమేమిటో, తెలిసికొనుచుండవలెను. ప్రజలు విరివిగా అనేక వస్తుసామగ్రులను ద్రవ్యమును వినియోగించ గలుగుచున్నారు గనుక ఆ విధముగా వినియోగమయ్యే ద్రవ్యమును అరికట్టవలెను.

ఈ ప్రచారమును ప్రతిగ్రామానికి సాగించుటకై ఆ యా జిల్లాలలో

(4 వ పేజీ చూడుడు)



బల్గేరియారాజు

మరణకారణం నిమోనియా యని జర్మను వార్త

లండన్, ఆగస్టు 29:—

బల్గేరియారాజు బోరిస్ గారి మరణమునకు రెండు పార్శ్వములలో నిమోనియా యను మెదడులో ఎక్కువ రక్తపోటు యును కారణమని బల్గేరియా న్యాయశాఖా మంత్రి ఒక అధికారప్రకటన వెల్లడించెనని జర్మను వార్తాసంఘం ఆదివారం నాడు తెలిపెను.

బోరిస్ రాజు మరణమునకై ఇటలీలో మూడుమాసాలు విచారముగా నుండాలని విక్టరు ఇమాన్యుయల్ రాజు ఉత్తరువు జేసినట్లును రోములో ప్రభుత్వభవనాలపై పతాకాలు సగములో ఎగురుచున్నవని యు రోము రేడియో చెప్పెను.

క్రీ॥ శే॥ బోరిస్ రాజు అంత్యక్రియలు

లండను, ఆగస్టు 29:—

బోరిస్ రాజు అంత్యక్రియలు సెప్టెంబరు తేదీన జరుగునని జర్మన్ న్యూస్ ఏజన్సీ తెలుపుచున్నది.

32 గంటల్లో అమెరికానుంచి ఇండియాకు

(:)

రాకపోకలకు విమానంమీద రు 1400

న్యూయార్కు, ఆగస్టు 27:—

అమెరికను విమాన రహదారీ కంపెనీవారు 1948 సం॥లో అతి శీఘ్రంగా విమానప్రయాణములను సాగించుటకు సౌకర్యము నేర్పాటుచేయగలరని యీ క్రిందిరీతిగా అంచనాలెక్కలు తయారుచేసిరి.

అమెరికా సంయుక్త రాష్ట్రములనుండి బొంబాయినగరమునకు 32 గంటలలో ప్రయాణం చేయవచ్చును. రాను పోను విమాన ప్రయాణానికి ఛార్జీ 482 డాలర్లు అనును. అనగా సుమారు రు 1400 లు

ఈ రహదారి విమానాలు గంటకు 250 మైళ్లవేగమున పోగలవని అంచనా వేయబడెను.

బ్రిటిష్ తత్వానికి భారత పరిపాలన నిదర్శనం

ఆంగ్లేయులనుగూర్చి అమెరికనుల అభిప్రాయం

లండను, ఆగస్టు 29:—

ఇంగ్లాండులోని టాయిన్బీహాలుకు వార్డెను అగు డాక్టరు జేమల్లాసుగారు ఇటీవల అమెరికాలో పర్యటనం చేసివచ్చిరి. నేటి రాత్రి బ్రిటిష్ రేడియోలో ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

ఆంగ్లేయులు సామ్రాజ్యకాంక్ష గలవారనియు సామంతప్రభువుల సంప్రదాయాలలో పెరిగిన జమీందారీ అలవాట్లు కలవారనియు అమెరికాదేశంలోనివారికి ఒక స్థిరాభిప్రాయం శల్యగతంగ జీర్ణించి యున్నది. వారికి అట్టి అభిప్రాయ మేర్పడుటకు హేతువు ఏమిటంటే, భారతదేశమునూ, బ్రిటిషు కాలనీలను ఇంగ్లాండులోనున్న ప్రభువులసభ వగైరా సంస్థలను నిదర్శనంగా చూపిస్తారు. అమెరికా వారికంటె ఆంగ్లేయులకు ప్రజాస్వాతంత్ర్య దీక్ష తక్కువని వారి అభిప్రాయం వారితో చేసు యీ విషయమై మాట్లాడికొన్ని సమాధానములను చెప్పి నేను చెప్పిన సమాధానములు తృప్తికరమైనపనియే నేను భావించుచున్నాను.

నేను చెప్పినదేమంటే: భారతదేశమునకు స్వాతంత్ర్యము నిచ్చుటకే బ్రిటిషువారు సంకల్పించియున్నారు. అధికార స్వాతంత్ర్యమునిచ్చుటకు ముందుగా అట్టి అధికారస్వాతంత్ర్యమును స్వీకరింపగల జాతీయప్రతినిధి ప్రభుత్వవర్గమొకటి ఇండియాలో ఏర్పడవలెను అట్టి జాతీయప్రతినిధి ప్రభుత్వవర్గము నేర్పరచుటకు భారతదేశములోని వివిధపక్షనాయకులు ఏకీభవించుటలేదు. అది భారతీయుల లోపమేగాని బ్రిటిష్‌వారి లోపము కాదు. బ్రిటిష్‌కాలనీలు క్రమేణ ప్రజాస్వాతంత్ర్య ప్రభుత్వనిధానములను ప్రతిష్ఠించుటకు దారితీయుచున్నది. ఆ కాలనీలకు ప్రజాస్వాతంత్ర్యము నొసంగుటకు బ్రిటిషువారుకూడా ఆసక్తులైయున్నారు.

ఉక్రేనుయుద్ధం: హామేతుమే తేలవలసిన ముఖ్యఘట్టము

మాస్కో, ఆగస్టు 27.—

యూక్రేనులో రెండు ప్రదేశములు భయంకర కదనస్థలములుగా మారినవి-ఖార్కావుకు పడమరనున్న ప్రదేశము, యూక్రేను ఆగ్నేయ భాగమున డానెట్జునదివద్దనున్న వారాషిలావ్గ్రాడు- స్టాలినో ప్రదేశము. యూక్రేను ఆగ్నేయభాగమున యుద్ధము, బాగా ముదురు పాకమునకు వచ్చినదని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు.

ఇచ్చట రష్యనులు ముందుకు నెట్టుటయు జర్మనులు చెమకకు పోవుటయు పరిపాటియైనది. పోయిన స్థలములను తిరిగి సంపాదించుకొను ఆశ శత్రువుకు ఇప్పుడులేదు ఉన్న స్థలములను నిలుపబెట్టుకొనుట ఎట్లను సమస్యయే అతిదినవేధించుచున్నది. ఉన్న స్థలములనుగూడ ఒక్కొక్కదానినే చుట్టుముట్టి రష్యనులు స్వాధీనము చేసికొనుచున్నారు. స్టాలినోకుతూర్పున నున్నప్రదేశ మిక తమదికాదని జర్మనులు నిశ్చయముచేసికొని, స్టాలినోవంకకు వెనుకకు లాగుచున్నారు. స్టాలినో నగరమునకు త్వరలో ముప్పు ఏర్పడవచ్చును. రెండువేలమంది శత్రుసైనికు లొకచోట మడిసిరి.

ఖార్కావుకు పడమర

ఖార్కావునుంచి పడమరగా పురోగమనము సాగించు రష్యనుసేన ఆ ప్పుడే ఖార్కావుకు నూరుమైళ్ల పడమర జెంకోవు అను స్థలములో స్థిరపడినది. యూక్రేను ఆగ్నేయభాగములోవలె ఇచ్చటను శత్రువు తళలు వదలుకొనియే యుద్ధము చేయుచున్నాడు. యూక్రేనును శత్రువు పిడికిలిలో నుంచి విడిపించు సోవియటు ప్రయత్నములో సుముఖమైన నిర్ణాయకమైన ఘట్టము ఏర్పడినదని చెప్పవచ్చును. ఖార్కావునుండి పడమర గాడ్జీపరునదివంకకు ముంచుకవేయు సోవియటు సేనలు బిమోవుకు నైరృతిగా జర్మనుల తిరుగుదాడులను అవలీలగా భగ్నముచేసెను.

ముఖ్యస్థల స్వాధీనం

ల్యూబోటిన్ అను చాలా ముఖ్యమైన స్థలము వాటికి చిక్కినది. ల్యూబోటిన్ ఖార్కావుకు 25 మైళ్ల పడమర. దీని ప్రాముఖ్యమేమనగా, పర్వ్కా - కీవు రైలుమార్గమును ఖార్కావు - డ్నీప్రోపెట్రోవస్కు రైలుమార్గములు కలియుచోట నున్నది. దీనితోపాటు మరి 50 ఊళ్లుకూడ పట్టుపడెను.

ఆర్కటిర్కాను పట్టుకొన్న 5 రోజులలో ఆ చుట్టుప్రక్కలగల శత్రుసేనను రష్యను లూదమట్టుగా ధ్వంసముచేసిరి. ఒక జర్మను టాంకు రెజిమెంటు సర్వనాశనమయ్యెను. ఖార్కావుకు పడమరనుసైరృతిగాను ప్రబలుచున్న యుద్ధములో శత్రువిమానములు బాంబులు వేయకుండ నివారించు సమర్థతను సోవియటు విమాన విధ్వంసక ఫిరంగులు ఋజువు పరచుకొనుచున్నవి. ఖార్కావుకు పడమర రష్యనులు టిషానో సెల్ నదులమధ్యగా నున్నారు. సెల్ నదివద్ద శత్రుసైనికులను చూసికొనిపోవుట వారిసంకల్పము. తమను రష్యనులు తొందరగా తరుమరాకుండ దారిలో ప్రేలుడు మందుగనులువేసి కాలికి బద్ధిచేయుటే శ్రేయోదాయకమని జర్మనుల బుద్ధికి తట్టినది.

బ్రియాన్స్కును రష్యనులు సమీపించిరి

మాస్కోరంగ దక్షిణభాగమున ఆడవులను దాటి రష్యనులు బ్రియాన్స్కినగర

టాగన్‌రాగ్ ఖాళీ

లండన్, ఆగస్టు 30:—

టాగన్‌రాగ్ రేవును జర్మను సేనలు ఖాళీచేసెనని, జర్మనువార్తా సంఘము ప్రకటించెను.

మిన్సు సమీపించుటవల్ల శత్రువుకు విస్మయము కలిగెను. దక్షిణమున సెవస్కుపట్టణము పోవియటు హస్తగతమగుటకూడ బ్రియాన్స్కులోని శత్రుసేనకు గొప్పదెబ్బ.

స్మాలెన్స్కుకు 40 మైళ్లలో యుద్ధం

స్మాలెన్స్కుకు 40 మైళ్ల ఈశాన్యమున యార్ట్సెవో-వెస్కులు రోడుమార్గమున సోవియటు బలములు ఉద్ధతి చూపసాగినవని జర్మను వార్తాసంఘము ప్రకటించెను. రష్యను మరి ఫిరంగిబలమువల్లను బాంబరు విమాన సహాయమువల్లను నష్టము పంపక్షలను ఛేదించిరని కూడ ఒప్పుకొనెను.

పడమటి సైబీరియావద్ద జర్మను జలాంతర్గాములు

రష్యా తూర్పుభాగమునకు సైబీరియా అని పేరు. సైబీరియా పడమటి ప్రాంతమున ఆర్కటిక్ సముద్రములో తమ జలాంతర్గాములు పనిచేయుచున్నవని జర్మను వార్తాసంఘము బయటపెట్టినది. 8 నావలను ముంచినట్లు చెప్పుకొనెను.

క్రాస్నోగ్రాడుకు అపాయం

మాస్కో, ఆగస్టు 30:—

యూక్రేనులో ఖార్కావు ప్రాంతమున ల్యూబోటిన్‌నుండి రష్యనులు దక్షిణముగా క్రాస్నోగ్రాడువంకకు త్రోసికొనిరావచ్చునని రాయిటరు ప్రత్యేకవిలేఖరి అభిప్రాయపడుచున్నాడు. ఖార్కావు పడమరను క్షీణమునను సైరృతిదిక్కునను రష్యనులు స్థాపించుచున్న స్థలములకడను అర్ధచంద్రాకృతిగా నున్నది.

జర్మనీపై విమానదాడి

ఫ్రాన్సులోని శత్రులక్ష్యాలకు బాంబుదెబ్బలు

లండన్, ఆగస్టు 29:—

బ్రిటిషు విమానాలు నేడు ఫ్రాన్సులోను పశ్చిమోత్తర జర్మనీలోను రైల్వేలు, కాలువలపై బాంబులువిసరి దెబ్బతీసెను. అనేక రైలుబండ్లు, పడవలు నష్టమైనవి. ఒక శత్రువిమానము నష్టమయ్యెను. పహరాచర్యలకు వెళ్లిన మన విమానాలలో ఒకటి తప్పిపోయెను. అని అధికారప్రకటన తెలుపుచున్నది.

రుగ్మతయందును, రోగానంతరమును హార్లిక్సును సిఫారసుచేయుటకు అయిదు కారణములు

రోగులకును, రోగానంతరము స్వస్థపడుచున్నవారికిని, ఆకలి కలుగజేయుచు రుద్యమముగా నుండు నరిమైన ఆహారమును దొరకునట్లుచేయుట పెద్దసమస్య. అట్టిసమయమున మీరు మిక్కిలి నమ్మకముతో హార్లిక్సు నుపయోగింపవచ్చును. హార్లిక్సునకు చాల ప్రయోజనములు కలవు.

మొదటిది: చాల సున్నితమైనవారు కూడ హార్లిక్సును తేలికగా జీర్ణించుకొనగలరు. జబరకూటలకు, ప్రథమాంత్రమున పరుపులకు హార్లిక్సును తీసికొనవలసినదని డాక్టర్లు సలహా నిచ్చెదరు.

రెండవది: హార్లిక్సులోనున్న లాక్టోజ్ మాల్ట్ చక్కెరలు శీఘ్రముగా రక్తములోనికి ప్రవేశించి శక్తిని కలుగజేయును.

మూడవది: హార్లిక్సునందు ఉపయోగకరమైన, రోగానంతరము టిస్యూలను బలపరచు కార్బోహైడ్రేట్సును, ప్రొటెన్సును కలవు.

నాల్గవది: హార్లిక్సు తయారుచేయుట చాల సుకరము; పాలుగాని, చక్కెరగాని అవసరములేదు. సహజమైన చక్కెరయు, హెచ్చు మోతాదుతో గూడిన పాలును హార్లిక్సునం దిమిడియున్నవి.

అయిదవది: హార్లిక్సు రోగికి ఆకలిని పుట్టించును. ఖరీదు తక్కువ.

హార్లిక్స్ అతి శీఘ్రముగా కోలుకొనచేయును.

O. H 4143.

నోటీసు

ఇందుమూలముగా సర్వజనులకు తెలియజేయునది ఏమనగా తెనాలిటౌన్ 13 వ వార్డులో కాపురమున్న ఆరుదల నాగయ్యగారి కుమార్డు సుబ్బారావుగారు నాభర్తగారు అయివున్నారు. నాకు ఘనమారు ఒకసంవత్సరము వయస్సుగల కోటిరత్నమ్మ అనే ఆడపిల్లయున్నది. నా భర్తగారైన సుబ్బారావుగారు మనస్సు స్థిమితము లేక ఇల్లువదలి తిరుగుచున్నారు. ఈపరిస్థితులలో కొందరు మా కుటుంబము తాలూకు స్థిరచరాస్తులు దగాగా కాజేయవలెననే దురుద్దేశముతో యున్నారని తెలియుచున్నది. మా కుటుంబము తాలూకు స్థిరచరాస్తులు యెవరైన వున్నాదాబస్తులో యున్న నా భర్తగారివల్ల క్రయము పొందినను నెల్లసేర మని రూఢిగా తెలుసుకొనేది.

ఆరుదల వెంకాయమ్మ నిశాని.

మద్రాసు స్మాల్‌కాజు కోర్టు

దావా నెం. 564/43

వాది:—ఆర్. యం. పిచ్చప్పచెట్టియార్.

ప్రతివాదులు:—పాతి మునిసాహెబా, మరి యితరులు 4 గురు.

ప్రాంశరీనోటు తాలూకు యివ్వ వలిసిన రు 100/-లు రాబట్టుకొనుటకు వేసిన పైదావా 8-వ జడ్జిగారియెదుట విచారణకు 2-9-43 తేది పగలు 11 గం॥లకు వాయిదా వేయబడినది. ఆరోజు ప్రతివాదులు హాజరుకానిచో వారిపరోక్షమున దావా పరిష్కరింపబడును.

కే. పరశురామ అయ్యర్,
వాదితరపు అడ్వకేటు

1913 ఇండియన్ కంపెనీల ఆక్టు 7 విషయములోను, మద్రాసు పీపుల్స్ బ్యాంకు లిమిటెడ్ విషయములోను (లిక్విడేషనులో నున్నది.)

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, రూపాయికి ఒకఅణా చొప్పున రెండవ డివిడెండు డిక్లేరు చేయబడినది. సదరు డివిడెండు 1943 సం॥ అక్టోబరు 6 వ తేదీన, మద్రాసు, కీల్పాకు నెం. 1 డాక్టరు మునియప్పరోడ్డునందలి ఆఫీషియల్ లిక్విడేటరుగారి ఆఫీసునందు చెల్లింపబడును.

ఈ డివిడెండునందు పాల్గొన అర్హతగల ప్రతివారికి సదరు డివిడెండు నోటీసు పంపబడును. సదరు నోటీసును చూపినచో డబ్బు చెల్లింపబడును.

బి. టి. జి. నంబియార్,
ఆఫీషియల్ లిక్విడేటరు.

ప్రకటన

విశాఖపట్నం కాపురస్తులున్నూ, మా కంపెనీ పట్టాదారులున్నూ అగు చింతలపాటి గణేశ్వరరావు అను వారు మా కంపెనీలో నెం. 12768 రు గల పట్టాన రు 1000 లకు పొందియుండికి, వారు - తమ కొసగబడిన పట్టా పోయినదనియూ, దూప్లికేట్ పట్టాను యివ్వవలసినదనియూ, కోరియుండిరి. ఇందులను గురించి ఎవరికి ఏవిధమైన ఆక్షేపణలూ లేనియెడల, యీ తేదీ లగాయతు, ఒక నెలదినములు దాటిన తరువాత, వారికి దూప్లికేట్ పట్టా జారీచేయబడును. ఆక్షేపణలున్నచో, సదరు నెల దినముల లోగా కంపెనీ వారికి తెలియజేయవచ్చును. ఇట్లు,

బందరు, 27-8-43. } ధూర్జటి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO. P. B. 330, LAHORE.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి.

ప్రకటన

భేషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

గంటలపంచాంగం

స్వభాను నం॥ భాద్రపద శు॥ ప్రథమ 1943 సం॥ ఆగస్టు 31 మంగళవారం

మం॥ ప్ర రా 2-57 పుష్ప తె 4-10 వర్జ్యం ఉ 10 38 ల 12-23 కు.

శు॥ద్వితీయ సెప్టంబరు 1 బుధవారం

బు॥ ధ్వి తె 4-21 ఉ పు తె 6-10 వర్జ్యం ఉ 11-58 ల 1-42 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ శ్రావణ బ॥ అమా॥ సోమవారము

తూర్పు ఆసియా - మిత్రవ్యూహము

తూర్పుఆసియా రంగముల నొక ప్రత్యేక విభాగముగ నిర్ణయించి, ఈ రంగములయందలి మిత్రబలములకు సహాంటుబేటన్ ప్రభువును ప్రధాన సేనానిగ నియమించుటతో, బర్మా, మలయా, జావారంగములు అచిరకాలములోనే మరల ప్రాధాన్యము వహించునని తలంపవచ్చును. క్వెబెక్ సమావేశానంతరము, బ్రిటిషు ప్రచురణశాఖమంత్రియగు బ్రెండెన్ బ్రాకెన్‌గారి విషయమై ప్రసంగించుచు, ఇండియాను, బర్మా మొదలగు ఆక్రమిత ప్రాంతములపై దండయాత్ర కిక ఆలస్యముండదని గూడ వెల్లడించెను. బర్మానుతిరిగి ఆక్రమించుకొనుటతో, చైనాకు కావలసిన సహాయమంతయు పంపుటకును జపాను దీవులపైననే దండయాత్ర సాగించుటకును అవకాశము లభించును. అయినను ఈ ప్రకటనగాని, క్వెబెక్ సమావేశమున ఆంగ్లో అమెరికను నాయకులు చైనాకు విమానసహాయమును గురించి గావించినవాగ్దాన లుగాని చైనీయుల నంతగ నుత్సాహపరచినట్లు గనపింపదు.

చైనీయు లీవిషయమై ఎక్కువ ఆశల బెట్టుకొనకుండుటకు కారణములు లేకపోలేదు. రెండు సంవత్సరములుగ బ్రిటనుఅమెరికాలు, చైనాకు విమానములను ఆయుధ సహాయమును వాగ్దాన మొనర్చుచున్నవి. కాని, అమెరికా అరువుక్రమపద్ధతి క్రింద నితరదేశములకొసగుచున్న సామగ్రిలో నూటికి 2 వంతులకంటె నెక్కువ చైనీయులకందుటలేదు. ఏడువత్సరముల నిరంతర సంగ్రామమువలన చైనాప్రజలు రాను రాను డస్సిపోవుచున్నారు. మిత్రమండలి సహాయ మింకను వాగ్దానముల రూపమునే యున్నదిగాని, కార్యరూపమును దాల్చలేదు. ఇండియా నుండి బర్మా యందలి జపాను బలములపై ఆంగ్లో అమెరికను సేనలు దండయాత్ర సాగించినచో చైనీయులకు శత్రుల వత్తిడి కొంతవరకైనను తగ్గవచ్చును, కాని మౌంటుబేటన్ ప్రభువు నీ కార్యమునకు ప్రధాన సేనాధిపతిగ నియమించుటవలన, చైనీయుల విశ్వాసమిదివరకుకంటెఅధికమగునని చెప్పుటకు వీలులేదు. మౌంటుబేటన్ ప్రభువు, ఇంగ్లీషుసముద్రముమీదుగ ఐరోపా పడమటితీరమునశత్రుఆక్రమిత ప్రదేశములపైఆకస్మికముగ దెబ్బతీసి మరలివచ్చు గొరిల్లాయుద్ధచర్యలయందు చాల అనుభవజ్ఞుడే గావచ్చును. కాని ఐరోపాపరిస్థితులకును తూర్పు ఆసియాయందలి స్థితికినిచాలభేదముగలదు. ఇంగ్లండునకును, ఐరోపా పడమటితీరములకును మధ్యనము ద్రపువెడల్పు చాలతక్కువ. కనుక ఇంగ్లండు నుండి బయలుదేరిన యుద్ధనౌకలును శత్రువునకు దెలియకుండ కొలది గంటలలో ఐరోపాతీరము చేరవచ్చును. అవసరమగుచో ఇంగ్లండు నుండి ఒక గంటలో కావలసినంత విమానబలమును తెచ్చుకొనవచ్చును. తూర్పు ఆసియారంగము నందటులగాదు. ఇండియాతీరమునుండి బర్మాతీరమునకు మధ్యసముద్రపు వెడల్పు 8 వందల మైళ్లకుపైగా గలదు. అందుచే ఆకస్మికముగ శత్రుతీరముపైబడి దెబ్బతీసి తిర్గివచ్చుట సులభసాధ్యముగాదు. అంతియగాక, అట్టి చర్యలవలన శత్రులకు గల్గు నష్టము గూడ అధికముగ నుండజాలదు. కనుక, పేలకొలది సేనలను బర్మాతీరమున దింపి వందలకొలది విమాన నౌకాబలములతో పెద్ద పెట్టున కృతనిశ్చయముతో బర్మాపై దండయాత్రను సాగించినచో దప్ప జపానునకు మిత్రదాడులు ఎక్కువతో ఎదరగల్గింపజాలవు. కొలది కాలములో ఐరోపాలో రెండవరంగమును ప్రారంభింపదలచిన ఆంగ్లో-అమెరికను ప్రభుత్వములు ఇంత నౌకాబలము నిపుడు తూర్పుఆసియా రంగమునకు మరల్పగలవా? ఇట్టి స్థితిలో ఆంగ్లో అమెరికను ప్రకటన చైనాయం దెక్కువ ఆశల కల్గింపజాలకపోవుటయందాశ్చర్యము లేదు.

అంతియగాక, బర్మా, మలయాలనుండి జపానీయుల వెడలగొట్టవలెనని యెడల ఆయాదేశముల ప్రజలనుండి నైతికమగు సహకారము నర్థించవలసి యున్నది. అందుకు ఆంగ్లో అమెరికను నాయకు లింకను ప్రయత్నించుటలేదు. రూజ్వెల్టుమాత్రము, సంగ్రామానంతరము ఫిలిప్పిను దీవులకు స్వాతంత్ర్యము నొసగెదమని ప్రకటించెను. బర్మా మలయాదేశములకు బ్రిటిషుప్రభుత్వముగాని, జావా బోర్నియో మొదలగు దీవులకు వచ్చి ప్రభుత్వముగాని ఇంకను ఏ విధమగు స్వాతంత్ర్యమును వాగ్దానమొనర్పలేదు. తూర్పు ఆసియారంగమున జపానుపై సంగ్రామభారము నందత్యధిక భాగమును వహింపవలసియున్న భారతదేశమునకు స్వాతంత్ర్యము ఘాటను బ్రిటిషు ప్రభుత్వము తలపెట్టుటయే లేదు. మీదుమిక్కిలి "భారత రాజ్యాంగ సమస్య సంగ్రామము ముగియువరకును" బుట్టబాఖలు చేయబడెనని బెండెన్ బ్రాకెన్ గారు వెల్లడించిరి. బర్మా ప్రజలుగూడ మరల ఆంగ్ల సామ్రాజ్యమున వచ్చి చేరుటకు తహతహ లాడిపోవుచున్నారని వీరు నుడువుచున్నారు. ఇట్టి ప్రకటనలు బ్రిటిషుసామ్రాజ్యవాదుల అహంకారమును సంతృప్తిపరుపవచ్చును. కాని బ్రిటిషు రాజనీతిజ్ఞుల వాస్తవికత్వమును వెల్లడింపవు. బ్రిటిషుప్రభుత్వము బర్మా ప్రజలకుమొదటనే స్వాతంత్ర్యమును వాగ్దానమొనర్చియున్నయెడల బర్మాయందలి యుద్ధ ఫలితములు మరియొకవిధముగ నుండెడివని బ్రిటిషుఅధికారులే కొందరంగీకరించియుండిరి. తూర్పు ఆసియాయందు జరుగవలసిన యుద్ధములకు ఇండియా, బర్మాలే ప్రధాన కేంద్రములుగ నుండవలసియున్నది. కనుక ఈ ప్రాంతములలో పెద్దయుద్ధములు దలపెట్టుటకు ముందు ఇండియా బర్మా దేశముల రాజకీయసమస్యలను, దేశీయులకు సంతృప్తికరముగ పరిష్కరించి, ప్రజాబాహుళ్యము యొక్క హృదయపూర్వక మగు సహకారమందుట చాలఅవసరము.

బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాల దుస్థితి

సహాయానికి పలుయత్నాలు

కటక్, ఆగస్టు 29:—

ఆహారపదార్థాలు కరవై అవస్థగాఉన్న గంజాం, బాలసోర్ జిల్లాల కుకోరాపుట్ నుంచి రోజుకు ఒకవాగన్ బియ్యంగాని ధాన్యంగాని పంపుతున్నామని ఒరిస్సా ప్రధాని పర్లాకిమిడి మహారాజాగారు ఇవాళ పత్రికాప్రతినిధుల సమావేశంలో చెప్పారు. "దైవనిర్మితమైన ఈ దుస్థితిని బాపటానికి ప్రభుత్వంచేతనైనంతా చేస్తున్నారు. అయినా ప్రజలు అనుకున్నంత చెయ్యలేకపోయినారు. బాలసోర్ జిల్లాలో వర్షకాలము రవాణా చాల ఇబ్బంది అయినా కలెక్టరు తిప్పలుపడి కొంతసరుకు ఎల్లాగో చేరవేయిస్తున్నాడు. గంజాంజిల్లాలో రాసులపంట బాగాపండింది. అది రావటంతోనే కొంతవరకు దుస్థితి తొలగిపోయింది. రాసులపంట రావటంతోనే కొని ప్రభుత్వ ఎమర్జెన్సీల ద్వారా విక్రయించటానికి ప్రభుత్వం వారు లక్షరూపాయలు మంజూరు చేశారు.

ఉచితభోజనశాలలకు రూ 30,000 ఇచ్చాము. ఇవి త్వరలోనే ప్రారంభించబడుతయ్. ఆరోగ్యశాస్త్ర నిబంధనలకు అనుగుణంగా ఆహారం తయారుచేసి పంచిపెడతారు. ఆ ఆహారం పుచ్చుకున్నవారికి కలరారాకుండా టీకాలు వేస్తారు.

కార్యదర్శి ప్రకటన

సస్లయి, రవాణాశాఖ కార్యదర్శిగారిల్లా చెప్పారు:—బియ్యంకొని విక్రయించటానికి కలెక్టర్లకు ప్రస్తుతం రూ 40 లక్షలు ఇచ్చాం. ఈ విషయంలో ఒకకోటిదాకా ఖర్చుచేశాం. స్వేచ్ఛావాణిజ్యం ఆపటంతోనే బియ్యంధరలూడా ఘణుక్కి రు. 31 నుంచి రు. 19 వరకు తగ్గింది. కోరాపుట్ జిల్లాకలెక్టరు అధీనంలో 1,33,000 వణుగుల ధాన్యం ఉంది. అక్కడధరలు చాలా భాగం తగ్గినయి. ఇంకా కొన్నాళ్లుపోతే ప్రభుత్వవిక్రయశాలల అవసరమే ఉండదు. ఈ జిల్లానుంచి ఇతరజిల్లాలకు పంపరచ్చు ఇక్కడనుంచి 45 వేల మణుగుల బియ్యం గంజాం పంపాలి. రవాణా ఇబ్బంది నివారణకు ఆరులారీలు పంపుతున్నాం. బొబ్బిలినుంచి రోజుకు ఒక వాగన్ పోతోంది."

ఒరిస్సా నాయకుల విన్నపం

ఎ. వి. థక్కర్, ముకుందప్రసాద్ దాస్ (అసెంబ్లీ స్పీకరు) బి. దాస్ (ఎం. ఎల్. ఎ.) గారలు ఒరిస్సావాసులకు సహాయాన్ని అర్థిస్తూ ఇల్లా విన్నవిస్తున్నారు:—వందల పల్ల ఒరిస్సాలోని దుస్థితి మేరమీరింది అదివరకే రాష్ట్రంలో ప్రజలకు తిండికటకట అవుతోంది. ఆహారధాన్యాల ధరలు అంతులేకుండా పెరిగిపోయినయ్. అసలు అవి కనిపించటం లేదు. కొంతమంది తిండిలేక మాడిపోతున్నారు. ప్రభుత్వ సహాయానికి తోడు ప్రజలుగూడా శక్తికి తగినట్లు ఒరిస్సా రిలీఫ్‌కమిటీ కార్యదర్శి కటకానికి విరాళాలు ఇప్పించి, ప్రజల దుస్థితిని బాపగోరుతున్నాము.

వర్తకులకు సుబ్రావర్దీ హెచ్చరిక

కలకత్తా, ఆగస్టు 29:—

పార్కు సర్కస్‌లో ఉచిత ఆహారాలను ప్రారంభిస్తూ సివిల్ సప్లయిల మంత్రి సుహ్రావర్దీగారిల్లా చెప్పారు:—

ఆహారధాన్యాల కంట్రోలు ధరలు ప్రభుత్వం నిర్ణయించింది. అందుకల్ల వర్తకులు మార్కెటులోంచి స్టాకు తీసివేస్తే తీసివెయ్యవచ్చు. అల్లా చెయ్యకుండా మర్యాదగా బియ్యంకొంటూ, చిల్లరవర్తకులకు సప్లయిచేస్తూ మర్యాదగా వ్యవహరించుమని విన్నవిస్తున్నాను. లేకపోతే స్టాకు లాక్కోవటం, ఇంకెప్పుడూ వర్తకం చెయ్యటానికి వీల్లేకుండా లైసెన్సులు రద్దుచేసుకోవటం సంభవిస్తుంది.

డక్కాలో కొరవ

డక్కా, ఆగస్టు 28:—

ధరలకంట్రోలు రావటంతోటే ఇక్కడి మార్కెటులో బియ్యం, ధాన్యం దొరకటం కష్టమౌతోంది. ప్రజలు నానాచిక్కులు పడుతున్నారు.

సర్ సప్రూ విన్నపం

అలహాబాద్, ఆగస్టు 29:—

"లీడర్" పత్రికద్వారా సర్ తేజబహదూర్ సప్రూగారు పెద్దా, చిన్నా, పేద, సాద, అనే విభేదంలేకుండా వంగసోదరులకు తృణమో పణమో సహాయంచెయ్యమని విజ్ఞప్తిచేశారు. లీడర్‌పత్రిక ప్రారంభించిన వంగఖైదీనిధికి రూ 122,721-10-3 ప్రోగు అయినయ్.

సింధు సహాయం

కరాచి, ఆగస్టు 29:—

కరాచీలోని కాంగ్రెసు నాయకులు ఖైదీలైన వంగరాష్ట్రవాసులకు జాతిమతభేదము లేక సహాయం చెయ్యగోరుతున్నారు. అవసరమైతే విమానాలు ఉపయోగించైనా ఆహారం సప్లయి చెయ్యమంటున్నారు. రామకృష్ణామిషను వర్తకసంఘాల విరాళాలు రూ 7,000/- వరకు చేరినవి.

బెర్నార్డ్ షాకు రాజాజీ ప్రత్యుత్తరం

బ్రెండెను బ్రాకెనుగారి వాదనలో అర్థంలేదు

మదరాసు, ఆగస్టు 29:—

సి. రాజగోపాలాచారిగారు యీ క్రింది రీతిగా ఒకప్రకటన చేసిరి:—

అన్నిదేశాలవారును ఒకరినొకరు ఆక్షేపించుకొని పరస్పరసహకార సహాయముతో వ్యవహరించుచుండవలెనని బెర్నార్డ్‌షాగారు చెప్పిరి. కాని భారతీయుల స్వాతంత్ర్య సమరమును భారతీయులే పోరాడి జయించవలెననికూడా అన్నారు. కాని, పై రెండువాక్యములున్నూ అసంబద్ధములుగా ఉన్నవి. ఎటువంటి చిక్కులలో భారతదేశము ఇప్పుడు చిక్కుకొనియున్నదో బెర్నార్డ్‌షాగారు గమనించి మాట్లాడుట లేదు.

1942 సం॥ ఏప్రెలు మాసంలో క్రిప్సుగారు వచ్చినప్పుడు కొన్ని సంప్రతింపులు జరిగెను. ఆ సంప్రతింపులవల్ల ఎంతవరకు వ్యవహారము చర్చింపబడినదో దానిని ఆధారంగా గైకొని అనంతరవిషయములను చర్చించుటకు సంప్రతింపులను తిరిగి సాగించవలెను. ఇందులో ఆక్రమమైనదిగాని అసాధ్యమైనది గాని ఏమున్నీ లేదు.

అమెరికాలో బ్రెండెన్‌బ్రాకెను గారు యీ విషయమై ప్రస్తావిస్తూ క్రిప్సుగారు చేసిన సూచనలు పర్యవసానే యున్నదని యూ, యీ యుద్ధసమయంలో తిరిగి ఆసిర్పలను ప్రారంభించుటవల్ల యుద్ధకృషి ప్రయత్నములకు ఆటంకమేర్పడునని యూ చెప్పిరి. బ్రాకెనుగారు పల్కిన మాటలు అమెరికనులకు సమానకరముగా ఉండవచ్చును కాని, అటువంటి మాటలు పలుకుటవల్ల కపటముగా దురుద్దేశంగా మాట్లాడుచున్నారని భారతీయులు భావిస్తారు. ఇటువంటి ధోరణివల్ల పర్యవసానము జనముగాని దీర్ఘకాల ఫలితంగానిలేదు ప్రసుతము భద్రంగా కట్టకట్టి పెట్టెలో పెట్టేది ఏమిటి? భారతదేశ వ్యవహార సమస్యలను గూర్చిన వివాదములను నూనె చర్చలను నూనె కాదు. సంగ్రామమునకు అక్కరకు వచ్చే భారతదేశ శక్తిసంపద యనెడి ఒక సమర్థమైన ఆయుధ సాధనమునే నిరుపయోగంగా నేలగదిలో భద్రంగా దాచివేయడ మగుచున్నది.

బ్రిటిషు వారియెడల భారతదేశ ప్రజలలో కలిగిన అవిశ్వాసము విద్వేషము ఆసియాఖండములలో శత్రువును సాధించుటకై పాగింపబోయెడి దండయాత్రకు సహాయకారి యగునా?

దేశమునకు సంబంధించిన రాజకీయ సమస్యలను ప్రస్తుతం కట్టిపెట్టి మడిచి మడిసంచిలో దాచియుంచవలెనంటే అర్థమేమిటి? యుద్ధానంతరం యీ రాజకీయ సమస్యలను భారతీయులు చర్చించుట సాగించవలెనని అర్థమగుచున్నది. యుద్ధం ముగిసినపిమ్మట యిరతనాగరిక దేశాలన్నియు నూతన పునర్నిర్మాణ విషయములను చర్చిస్తూయుండే సమయంలో భారతీయులు మాత్రం రాజకీయ వివాదములలో నిమగ్నులై యుండవలెనని యర్థమగుచున్నది. ఇట్టి పరిస్థితి భారతదేశానికి ఘోరదుస్థితియని చెప్పవలసి యున్నది.

పశ్చిమచెకియాంగులో జపానుసేనలకు అపారనష్టం

చుంకింగ్, ఆగస్టు 29 —

పశ్చిమచెకియాంగులో కైటో వద్దనుకుచెంగువద్దను పోరాటమందు జపానుసేనలు అమితముగా నష్టపడెనని నేటి చైనాయుద్ధకార్యాలయ ప్రకటన తెలిపెను. స్వాటోకు పసిఫికమున యాంగ్‌టీప్లిన్ అనుస్థలము నకల జపాను స్థావరాలపై విమానబాంబు జరిగెను.

ఈడెను పునరాగమనం

లండన్, ఆగస్టు 29:—

బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు క్విబెకునుండి ఎయిరాళ విమానంలో ఇంగ్లాండుకు తిరిగివచ్చిరి.

మోటూరు సత్యనారాయణగారి విడుదల

మదరాసు, ఆగస్టు 30:—

వేలూరు జెయిలునుండి శ్రీ మోటూరు సత్యనారాయణగారిని (హిందీ ప్రచారసభ కార్యదర్శి) పదిరోజులు పెరోలుపై విడుదలచేసిరి. వారు మదరాసువచ్చి గుడివాడకు వెళ్లిరి.

ఆంధ్ర కళాప్రదర్శనం-ఆంధ్ర వార్షికవారం

బెజవాడ, ఆగస్టు 29:—

1943 సెప్టెంబరు నెల 2 వ తేది గురువారంనుంచి బెజవాడలో ఆంధ్ర వార్షికవారం ప్రారంభమవుతుంది. ఆనాడే ఎస్. ఆర్. ఆర్. కళాశాల భవనంలో ఆంధ్ర కళాప్రదర్శనమును ఉయ్యూరు రాజాగారు ప్రారంభిస్తారు. కవులు గాయకులు, చిత్రకళానిపుణులు చరిత్రలలో కోవిదులు పారస్వత వేత్తలు మొదలైనవారు చాలామంది యిందు నిమిత్తం వస్తారని తెలిసింది.

ఉత్కళంలో ఖైదీల విడుదల

ప్రధానమంత్రి ప్రకటన

కటకు, ఆగస్టు 29:—

ఈవారళ పొద్దున్న యిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సభలో ప్రధానమంత్రి యీలాగు ఒక ప్రకటన చేశారు.

దే. ర. చట్టం 26 వ నిబంధనకింద అరెస్టుచేయబడి చెరసాలలో వుంచబడిన వారిలో విద్యార్థులనందరినీ యెట్టి షరతులు లేకుండ వెంటనే వదలివేయడానికి ఉత్కళ ప్రభుత్వంవారు నిశ్చయించారు. తక్కిన వారిలో వీలైనంతమందిని వదలడమును గురించికూడా ప్రభుత్వంవారాలోచిస్తున్నారు.

రష్యా బ్రిటను అమెరికాల సమావేశము

త్వరలో లండనులో సంప్రదింపులు

లండను, ఆగస్టు 30:—

లండనులో రష్యా రాయబారిగానుండి పని చాలించుకొనుచున్న మెయిస్కీగారు గతరాత్రి బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెను క్విబెక్కు నుండి తిరిగివచ్చిన సమయమున లండను వచ్చెను. ప్రెసిడెంటు రూజవెల్టు కార్డెల్ హుల్లుగారలకు పరమ ఆప్తుడగు వార్డన్ డేవిస్ గారుసూడ గత రాత్రి లండన్ వచ్చెను. ఈయనరాకకేదో ప్రాముఖ్యముండవచ్చును.

ఈడెను-మెయిస్కీ సంభాషణలు

డెయిలీ మెయిలు డిప్లొమాటిక్ విశేషరీయిల్లు వ్రాయుచున్నాడు:—

రష్యా, అమెరికా, బ్రిటను దేశముల సమావేశమునకు జరుగవలసిన యేర్పాట్లను చర్చించుటకు ఈడెన్, మెయిస్కీ గారలు నేడు (సోమవారము) విదేశాంగ కార్యాలయములో సమావేశ మగుదురు. రెండు మూడు వారములలో నిట్టిసభను మాస్కోలో గాని, లండనులో గాని, అవసరమగుచో ఈ రెంటికిని మధ్యనున్న ప్రదేశమునందుగాని జరుపుటకు ప్రస్తుతము సంకల్పించుచున్నారు. సభ యెచ్చటజరిగినను ఈడెను బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధిగాను, మాలటావ్‌గారు సోవియటు ప్రభుత్వప్రతినిధిగాను వుండును. ఈ యిరువురితో సమానుడైన ఒకనిని ప్రెసిడెంటు రూజవెల్టు అమెరికా ప్రతినిధిగా నియమించును. అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేటు కార్డెలుహుల్లుగారు ఈ సభకు హాజరగునో లేదో తెలియదు. కాని హాజరుకావలెనని ఆయనను బలవంతముచేయుచున్నట్లు తెలియుచున్నది.

అమెరికను వైమానికుని అరెస్టు

మాస్కో, ఆగస్టు 30:—

జపాను దేశభాగమగు కైల్‌దీవులపై బాంబులు వేసివచ్చుచు ఒక అమెరికను వైమానికుడు విమానంపాడై రష్యా తూర్పు అగ్రమగు కాంచట్కాలో దిగెను. రష్యా జపానులు పరస్పరము తటస్థముగా నున్నందున ఆమర్యాదను పాటించుటకై అంతర్జాతీయ నియమావళిప్రకారం రష్యాప్రభుత్వం ఆ వైమానికుని అరెస్టుచేసెను. ఆసంగతి నేడు ప్రకటించెను.

వక్తృత్వ పోటీలో బహుమతుల వివరాలు

మదరాసు, ఆగస్టు 30:—

చెన్నపురి ఆంధ్రమహాసభలో 28వ తేది సాయంత్రం తెలుగువక్తృత్వ పోటీజరిగింది. లాకాలేజి విద్యార్థి శ్రీ పి. రామచంద్రశాస్త్రిపసిల్వర్ కప్ (మొదటి బహుమానం) పచ్చయప్ప కళాశాల విద్యార్థి ఎం. ఓబయ్యకు రెండవబహుమతి క్రైస్తవ కళాశాల విద్యార్థి సి. జి. రామసుబ్బుకు మూడవబహుమతి శ్రీమతి క్రైస్తవ కళాశాల విద్యార్థిని శ్రీమతి వి. తులశమ్మగారికి ప్రత్యేకబహుమతి ఇవ్వబడెను. శ్రీ కె. ఆదిశేషనాయుడు, శ్రీ భా. వెంకట కృష్ణారావు, శ్రీ బి. ఎస్. మూర్తిగారలు జడ్జీలుగ వ్యవహరించారు, అని సాహిత్యశాఖ కార్యదర్శి శ్రీ చల్లా సత్యనారాయణగారు వ్రాస్తున్నారు.





డిస్ట్రిబ్యూటర్లు:
ఇ. సి. ఎం పో. బా. 250, మద్రాసు.
తెనాలికి ఏజంట్లు:— ది మెడికల్ స్టోర్సు.

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0
1168

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున ఘాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపుసెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసికి.

టైపిస్టు గుమస్తాలు కావలెను

టైపిస్టు క్లార్కు ఇండియా గవర్నమెంటు లేబరు డిపార్టుమెంటు టెక్నికల్ ట్రైనింగు స్కీము క్రింద తరిఫీదు పొందుటకు కావలెను. వయసు 17½ సంవత్సరముల మొదలు 40 సంవత్సరములవరకు, యెత్తు అ॥ 5-2 అంగుళములు తూకం 105 పౌనులు, వుండవలెను. విద్యకనీసం అయిదవ ఫారం ప్యాసు అయిగాని అందుకుపైగాని చదివినవారలు కావలెను.

ట్రైనింగు కాలమందు నెలకు రు 63-14-0 లు జీతం ఇవ్వబడును. దరఖాస్తులు ఈ క్రింది అడ్రసుకు పంపవలెను. మేనేజింగు డైరెక్టరు:
రావుబహదుర్ గొల్లపూడి టెక్నికల్ ట్రైనింగు శివ్ మిల్ శెంటరు, గవర్నరుపేట, బెజవాడ.

కేశలావణ్యాలంకార రహస్యము

చాల యుగములనుంచి ఇప్పటివరకు అన్నిదేశము లందును మానవుల నిత్యజీవితములో వివిధమైన కేశాలంకారము లన్నియు మిక్కిలి ప్రాముఖ్యం వహించియున్నవి. మొహంజాదారోవద్ద తొలచిన చానిట్లో, ఇంది, మరి హిందూ దేశములలో 5000 సంవత్సరముల క్రిందట నుండి ఇట్టి నాగరికత లక్షణములు ప్రారంభించినవని స్పష్టమగుచున్నది. అందువలననే నేడుగూడా శాంతితో మెరసెడు కేశములు నూతన సౌందర్యము చేకూర్చును.

టాంకో కొబ్బరితలనూనె, పాంపూ — A TATA PRODUCT
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్

T. H. 4255

దీర్ఘరోగ బాధితులకు దివ్యమైన అవకాశం

ఉత్తమమైన ఔషధసలహా ఉచితము

సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని శాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, ఖైరాలులో సుప్రసిద్ధ క్షీగవర్మ మెంటు రిజిస్టర్డు ఆయుర్వేద వైద్యులు (రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) వీరు ది 20-8-43 లగాయతు 5-9-43 వరకు సికింద్రాబాదులో క్షీనుండి ప్రతిరోజు ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటలవరకు, సాయంత్రం 4-30 నుంచి 7 గంటలవరకు కింగ్సువే నెం. 3408 మెసర్సు శారదాస్టోర్సు ఆఫీసునందు రోగుల కందరికి ఉచితంగా ఔషధ సలహా నొసంగుదురు.

మీ వ్యాధి యెంత దీర్ఘకాలముదైనా, ముదిరిపోయిన్నూ ఫరవాలేదు. ఈ వైద్యుని సలహా తీసికొని సాధన ఔషధాలయవారి శ్రేష్ఠమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములను వాడినచో, మీకు తప్పక గుణమగలిగి మీరు కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించుకొన గలరు.

ఔషధాలయపు అధ్యక్షులు :

డాక్టరు జోగేశ్ చంద్రఘోష్ ఎం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్.సి.ఎస్. (లండన్), ఎఫ్. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనఔషధాలయ-ఢాకా

బ్రాంచీలు, ఏజన్సీలు యిండియాలో అంతటనూ, విదేశాలలోను కలవు

ఆంధ్ర, దక్షిణమండలాలు, వైజాగ్ రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు

రేపల్లె (గుంటూరు జిల్లా)

GRIMAULT's CIGARETTES

గ్రిమాల్ట్సు ఉమ్మెత్త, ఇండియన్ సిగరెట్లను కాల్చి ఉబ్బసము పోగొట్టుకొనండి.

SOLE DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & CO. LTD.

CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW

"డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" నుపయోగించి నిజమైన దాంపత్య సౌఖ్యమును చవిచూడండి.

యౌవనంలో మీరు తప్పుత్రోవలలో పడి మీ శక్తిని గోల్పోయినట్లయితే, "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" నుపయోగించి మీ రా శక్తిని తిరిగి పొందవచ్చును. సందేహం లేదు. ఫలితములకు గ్యారంటీ పీటిని మీరు సక్రమంగా సేవిస్తే మీ శరీర తత్వంలో అత్యద్భుతమైన మార్పు కలుగుతుంది. మీ శరీరమునకు తిరిగి యౌవనం వచ్చి, ఒక నూతన శక్తితో తేజరిల్లుతారు. నిద్రలేమి, స్వప్నస్ఖలనం, నరాల దౌర్బల్యం, మూత్రజాడ్యం, జ్ఞాపకశక్తి నష్టం మొదలైన రోగాలకు "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు" నమ్మకమైన ఔషధం. ఒక పెట్టెలో మంచి శక్తివంతములైన పది మోతాదులంటాయి. త్వరగా రోగములను పూర్తిగా కుదర్చడానికి అవి చాలును. నేడు "డాక్టర్ మహాంబ్స్ నైట్ పిల్సు"ను ఉపయోగించండి; రోజురోజుకు మీ దాంపత్య సౌఖ్యమెటు అభివృద్ధి అవుతుందో చూచుకోండి. వెల రు. 10/- తపాలాఖర్చు ప్రత్యేకము. మంచి కమిస్టు లందరివద్దనూ అమ్మబడును. నెం. 1.

ఏజంట్లు : అప్పా అండ్ కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

నెల్లూరు జిల్లాలో క్షామపరిస్థితులు

కరువుప్రాంతముగ ప్రకటింపవలెను

కరిచేడు, ఆగస్టు 25:—

నెల్లూరుజిల్లా జమీన్ రైతుసంఘ కార్యదర్శి మహానందచౌదరి యీ క్రిందివిధముగా వ్రాయుచున్నాడు.

నెల్లూరుజిల్లాలో దర్శి, పొదిలె, కనిగిరి, కందుకూరు, వుదయగిరి, ఆత్మకూరు తాలూకాలు మెట్టతాలూకాలు. యీతాలూకాల వర్షాధారముపై ఆధారపడినవి. యిచ్చటి నీటివసతులు లేవు. వీటిలో కందుకూరు డివిజను జమీన్ ప్రాంతమైనందున ఆ వున్న చిన్న చెర్వులు రిపేరులేక నాలుగైదుసార్లు నిండినగాని వుపయోగపడుటలేదు. అందువల్ల యిచ్చటి పైర్లుపూర్తిగ వర్షాధారముపల్ల నే పండవలెను.

పోయినసంవత్సరము సకాలములో వర్షాలు లేనందున జాస్తి గ్రామాదుల్లో పంటలు లేక పల్లుబాధలు పడ్డారు. యీ సంవత్సరము వర్షాలు సకాలములో పడినాయి. అందువల్ల పైర్లు ఆరుద్రకార్తెలో వేశారు. కాని రైతుల దురదృష్టమువల్ల యిప్పటికి సుమారు రెండుమాసములు కావచ్చినన వర్షాలు బొత్తిగా లేవు. వేసినపైర్లు ఎండిపోయినవి. వున్నబలమంతా పోయినది. వక వేళ యిప్పుడు వర్షాలున్నను పంట నాల్ల పసంతు కూడా పండు నమ్మకములేదు.

అసలు పశువులకుకూడా మేతలేక నానాబాధలుపడుతున్నవి. రైతులు రేపు కంప మొదలగునవి తెచ్చిపంచి పశువులకు పెట్టుచున్నారు.

వ్యవసాయ కూలీలస్థితి

ఈ ప్రాంతాలలో జాస్తి భూమి వున్నవారు కొద్ది. అసలు రైతులే పనులులేక తినుటకు గింజలులేక పశువులకు మేతలేక దరిదిక్కుగానక అల్లాడుచున్నారు. అలాటి పరిస్థితుల్లో యిక కూలీలకు కూలిలెక్కడ దొరకుతుంది. వర్షాలు వర్షించుచూ వుంటే రైతులకైనా ధైర్యముండి కూలీల నేనిధంగానైనా కొంతవరకైనా ఆదుకునేవారు. కాని వారికే తిండిలేక దిక్కుతోచకుండా వుంటే యిక కూలీల ఆదుకునే దెవరు? అందువల్ల యిచ్చటి పరిస్థితులు రానురాను విషమించుతూ వున్నవి. కూలీలకు కూలి దొరుకుతూవుంటే ఆ డబ్బుతో ఏదోకక నర్థకు గింజలు సంపాదించుకుంటేవారు. కాని అసలు డబ్బున్ననూ గింజలుదొరకు పరిస్థితులులేవు. అందువల్ల కూలీలు, యితర బీదజనము తిండికి తహతహలాడుచున్నారు. యీ ప్రాంతాల్లో యిప్పటికే కొన్నిచోట్ల లూటీలు జరిగినవి. జిల్లా జమీన్ రైతు సంఘము యీ పరిస్థితుల గమనించే యిప్పటికన్నయోసార్లు ప్రభుత్వానికి, జిల్లాబోర్డువారి దృష్టికి తెచ్చినాము. కాని ఇంతవరకు యెట్టిలాభం కలుగలేదు.

కరువు ప్రాంతంగ ప్రకటింపవలెను

ఈ పరిస్థితు లన్నీ గమనించి ప్రభుత్వము వెంటనే యీ ప్రాంతాన్ని కరువు ప్రాంతముగా పరిగణించి, కరువుపనులు ప్రారంభించి కూలీలకు పనులుచూపుట కనీసధర్మము. ఆహార పదార్థములు తెప్పించి చౌకడిపోలు పెట్టించి బీదలకు సప్లయి చేయించాలి. పశువుల చీళ్లకు, కంచెలకు శిస్తులు ఆపాలి. పెట్ట శిస్తులు రిమిషన్ యివ్వాలి.

రాయలసీమ క్షామనిధికి ఢిల్లీనుండి విరాళము

కాశి, ఆగస్టు 24:—

ఢిల్లీ వాస్తవ్యులు శ్రీ వి. యస్. రెడ్డియారుగారు రాయలసీమ క్షామనిధికి రూ. 500/- విరాళమును సర్ విజయగారికి పంపిరి. ఈ విరాళమునకు కృతజ్ఞత తెలుపుచు ఢిల్లీలోని ఆంధ్రసంఘం ద్వారా విరాళాలు వసూలుచేయవలయునని కోరుచు సర్ విజయా గారు శ్రీ రెడ్డియారుగారికి లేఖవ్రాసిరి.

తు. గో. జిల్లా ఆంధ్రమహాసభ

ఆలమూరు, ఆగస్టు 28:—

సర్ విజయాగారు మరల పర్యటనం ప్రారంభింప నున్నందున సెప్టెంబరు 5 వ తేదీన ఆలమూరులో జరుగవలసిన తూర్పు గోదావరిజిల్లా ఆంధ్రమహాసభ సమావేశము 19 వ తేదీకి వాయిదాపేయబడినదనియు, ఈ మహాసభ ఆనాడు శ్రీ చెరుకువాడ నరసింహంగారి అధ్యక్షతను జరుగుననియు, శ్రీ జి. పున్నయ్యశాస్త్రిగారు సభను ప్రారంభించెదరనియు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ప్రకటించుచున్నారు.

కాకినాడలో మోటారులారీ ప్రమాదం

కాకినాడ, ఆగస్టు 28:—

నిన్నరాత్రి ఒకమిలిటరీలారీ బజారులో ఒక బిల్డింగుకు డీకొనెను. ఒకడు వెంటనే చనిపోయెను. ఇద్దరికి బలమైన గాయములు తగిలెను.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

గుంటూరు

గుంటూరుజిల్లా 8 వ వ్యవసాయకూలీ మహాసభ సెప్టెంబరు 14, 15 తేదీలలో చేతపూడిగ్రామం (రేపల్లె తాలూకా)లో కాబోతు రామస్వామిగారి అధ్యక్షతను జరుగును. ప్రారంభికులు చండ్ర రాజేశ్వరరావుగారు, ఉపన్యాసకులు మాకినేని బసవపున్నయ్యగారు.

నాగుంట

తాడేపల్లిగూడెం, ఆగస్టు 24:—

యిచ్చటి మంచినీటి చెర్వులో యీ గ్రామ కాపురస్తుడు సుంకవల్లి రాయుడుగారికుమార్డు సుమారు 10సం॥ముల వయస్సుగల కుర్రవాడు సాయంకాలము 5 గంటలకు చేదతోక పట్టుకుని నీటిలో యీదుచు మునిగిపోయి మరణించెను.

రాజమహేంద్రవరము

ఆగస్టు 26:—గుంటూరు వాస్తవ్యులగు శ్రీ నడింపల్లి నరసింహారావుగారి కుమారుడగు శ్రీ సత్యరామయ్య పంతులుగారికిని రాజమహేంద్రవర వాస్తవ్యులు శ్రీ నందివాడ విశ్వేశ్వరరావు పంతులుగారి మనుమరాలు చి॥ సౌ॥ వెంకటలక్ష్మి సుందర సుబ్బాయమ్మగారికిని ఆగస్టు 25 వ తేది ఉదయము, రాజమహేంద్రవరములో వివాహము జరిగెను.

వెనుకొండ

ఆగస్టు 25:— స్థానికబోర్డు హరిజన బాలబాలికల పాఠశాలయొక్క (బాబయ్యపేటలోయుండు) పిల్లలపోషకుల సంఘపు మహాసభ నిన్నటిదినం యీజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి॥ నరసింహశాస్త్రిలగారి అధ్యక్షతను జరిగెను. స్థానిక న్యాయవాదులగు శ్రీ జి. జానకీరామశర్మ బి. ఎ. బి. ఎల్ గారు ఉపన్యసించిన పిదప, మునిసిఫ్ శ్రీ దర్శి రంగయ్యగారి వందన సమర్పణముతో సభ ముగిసెను.

రేపల్లె

ఆగస్టు 25:— శ్రీ కన్యకాపరమేశ్వరీ గ్రంథాలయము యొక్క వార్షికోత్సవము శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు పంతులుగారి అధిపత్యమున శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రములో జరుపబడెను. శ్రీ పాతూరి నాగభూషణంగారు, సభను ప్రారంభించిరి. కస్తూరి కుటుంబరావుగారు గ్రంథాలయ ప్రశస్తియను ప్రారంభించిరి.

నెల్లూరునుండి బియ్యం ఎగుమతి

నెల్లూరు, ఆగస్టు 27:—

నెల్లూరుస్టేషనులో జిల్లాకలెక్టరుగారి పర్మిటుయున్నవారికి 2, 3 రోజులనుండి బియ్యము ఎగుమతిచేయుచున్నారు. ప్రజలు బియ్యపుబస్తాతీసుకొని గుడ్సెషెడుకు పోనీ నీధాన్యాన్ని క్లర్కు తీసుకొనక నెల్లూరు స్టేషనుమాస్టరు చేత్రాలుచేసినగాని, లేక ఉత్తరువుయున్నగాని బుక్కింగుతీసుకొనవలెను లేదు.

కే. శే. పురాణం కృష్ణమూర్తిగారు

నెల్లూరు, ఆగస్టు 27:—

గుంటూరువాస్తవ్యులు, కారాగృహమునకు పోయినవారు శ్రీ పురాణం కృష్ణమూర్తిగారు ఈనెల తే 24 ది చనిపోయిరి. కొన్నిసంవత్సరములుగా నెల్లూరు నివాసము ఏర్పరచుకొని వ్యాపారము చేయుచుండిరి.

నూతన పట్టభద్రులు

మద్రాసు, ఆగస్టు 27:—

మదరాసు విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవం నిన్న జరిగినపుడు మొత్తం 1647 మందికి డిగ్రీలు ఒసంగబడినవి. అందు 957 మంది స్వయంగా వచ్చి పుచ్చుకొనిరి. వారిలో 152 స్త్రీలు స్వయంగా వచ్చి పేరు పేరు డిగ్రీలు పుచ్చుకున్నవారి సంఖ్యలు యీ దిగువ గలవు. బ్రాకెటులో స్త్రీలసంఖ్య తెలుపబడెను.

ఎం. ఎల్.-2. బి. ఎల్.-4. ఎం. ఎ.-1. ఎం. ఎస్.-1. ఎం. బి; బి. ఎస్.-86 (16). బి. ఎస్. సి.-2, బి. ఇ.-40. ఎం. ఎస్. సి.-8. బి. ఎస్. సి. ఆనర్సు-88 (5), బి.ఎస్. సి. ప్యాసు-197 (10). బి. ఎస్, సి. (వ్యవసాయం) 11. బి. వి. ఎస్. సి. 10. ఎం. లిటు (1) బి. ఎ. ఆనర్సు-116 (14). బి. ఎ-182 (99) బి. ఒ. ఎల్-7.

పోస్టుద్వారా తెప్పించుకొన్నవారు. బి. ఎల్-1. బి. ఎ. సి-1. ఎం. బి. బి. ఎస్.-1. బి. ఇ-28. డి. ఎస్. సి-1. ఎం. ఎస్. సి-1. బి. ఎస్. సి. (ఆన)-24. బి. ఎస్. సి (పాసు)-114. బి. ఎస్. సి. (వ్యవ)-29. బి. వి. ఎస్. సి-2. బి. ఎ. (ఆన) 58. బి. ఎ-415. బి. ఒ. ఎల్-5.

6 వ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు

6 వ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ ఆర్. కోటీశ్వరరావు నాయుడుగారు నేడు ఛార్జి పుచ్చుకొని జార్జిటౌనులో కోర్టు జరిపారు.

దానపత్రానికి కాలదోషం

లెటర్సు పేటెంటు అప్పీలులో హైకోర్టు తీర్పు

చెన్నపురి, ఆగస్టు 27:—

దానపత్రం వ్రాసిన 12 ఏళ్లలో పునదావా చెయ్యకపోతే కాలదోషం పడుతుందా అనే సమస్య స్వయచ్ఛిన్న లెటర్సు పేటెంటు అప్పీలులో ప్రధాన న్యాయమూర్తి న్యా॥ లక్ష్మణరావు గారలు తీర్పు నిచ్చారు.

కేసు వివరాలు

గుంటూరుజిల్లా వాస్తవ్యుడు వెంకయ్య చచ్చిపోయేసరికి భార్య, 4 కూతుర్లువున్నారు. భార్య అయిన ఆస్తికి హక్కుదారై కొంత ఆస్తిని 1888 సం॥లో కూతురు లక్ష్మీనరసమ్మకు, దానపత్రముగా వ్రాసియిచ్చిరి. 1898 లో కూతుర్లు లక్ష్మీనరసమ్మ పున్నమ్మలు తల్లికలసి లక్ష్మీనరసమ్మ కూతుర్ల పేర పై ఆస్తిని దానంగా వ్రాసి ఇచ్చారు. 1905 లో వెంకయ్యభార్య చచ్చిపోయింది. అంతకుముందే లక్ష్మీనర్సమ్మ హనుమాయమ్మ అను ఇద్దరుకూతుళ్లు చనిపోయ్యారు. మగతా ఇద్దరుకూతుళ్లు 1911 లో పున్నమ్మ కొడుక్కి ఆస్తిని "సరెండరు" చేశారు. 1927 లో పున్నమ్మ చనిపోయింది. 1912 లో హనుమాయమ్మ చచ్చినది. 1939 లో 1898 లో వ్రాసిన సెటిల్ మెంటు డీడ్‌ను రద్దుచెయ్యాలింది గా రిజర్వనరు పున్నమ్మ కొడుకు బాపట్ల మునసబుకోర్టులో దావా తెచ్చాడు. దావాలో కాలదోషశారాణాన ఆతనికి వ్యతిరేకంగా తీర్పుఇవ్వబడెను. సబ్‌కోర్టుకుఅతను అప్పీలు చేశాడు. పున్నమ్మ 1898 లో దానపత్రానికి పార్టీ అయినందువల్ల అవిద సగభాగానికి అవిధి చనిపోయిన 12 ఏళ్ల లోపల దావా తేవచ్చునని హనుమాయమ్మ 1938 డీడ్ కు పార్టీకానందున రిజర్వన్ 12 ఏండ్లలోపల సగభాగానికి దావా తేవచ్చునని సబ్‌కోర్టువారు డిక్రీ నిస్తూ క్రిందికోర్టుకు రిమాండు చేశారు.

రిమాండుపై హైకోర్టుకు అప్పీలు చెయ్యగా న్యా॥ హోప్ గారు క్రిందికోర్టు తీర్పును ఖాయపరుస్తూ లెటర్సుపేటెంటు అప్పీలుకు అనుమతినిచ్చారు. ప్రధాన న్యా॥ లక్ష్మణరావుగారలు పున్నమ్మ ఆస్తి అన్యాక్రాంతం చేయ్యలేదని కాబట్టి "సరెండరు" అయిన 12 ఏళ్ల లోపల రిజర్వనరు దావా తేలేదు కాబట్టి దావా కాలదోషం పట్టిందనీ తీర్మానం చేశారు.

అప్పెలెంట్లు కనకమ్మ తరపున శ్రీ సేతి సుబ్రహ్మణ్యం, ప్రతివాదుల తరపున శ్రీ కొండా కోటయ్యగారలు వాదించారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 30:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెషిక్‌పస్సు	అఖీనురకం	
,, ,, ,,	84-0-0	86-4-0
,, బళారుధర ,,	89-0-0	90-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి	చెక్కురకం	160-0-0
ఎక్సుపెల్లర్	164-0-0	165-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		15-6-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం		190-0-0
వత్తిడి		
కాన్పూరు	48-15-8	46-5-9

అఖిలభారత వాతావరణం

పూనా, ఆగస్టు 30:—

(1) అత్యధిక (2) అల్పోష్ణతలు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు ఆగస్టు 26 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దిగువ ప్రకటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	89	81	0.9
బొంబాయి	86	78	0
కలకత్తా	91	80	0
కాన్పూరు	86	77	0.8
కటకం	90	79	0
డార్జిలింగ్	67	57	0.8
ఢిల్లీ	89	78	0.2
డేరా డన్	84	72	1.7
జబల్పూర్	98	80	0
కరాచి	85	78	0
లాహోరు	94	79	0
లక్నో	90	77	1.1
మదరాసు	93	79	0.5
నాగపూరు	95	75	0
పాట్నా	90	80	5.0
పెషావరు	100	88	0
షిలాంగ్	75	69	0.1
సిమ్లా	65	60	0.9



WEST END WATCH Co

BOMBAY, CALCUTTA

లైఫ్రన్ అనగా నేమో తెలియునా? గొప్ప మూలికా బలవర్ధక కౌషధము (Tonic). సమస్త జనులును వాడవచ్చును. జబ్బుపడి క్రుంగుకుపోయినవారికి యిది అమృతము వంటిది. ఆయుర్దాయమును పొడిగించును.

వెల రు. 2—0—0.

శివ్రన్ అండ్ కో., తణుకు.

★ జీవిత భీమాకు ★

బాంబే మ్యూచుయల్

లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

బాంబే మ్యూచుయల్ బిల్డింగు

హార్నిబీరోడ్, బొంబాయి.

ఇండియాలో పురాతన భీమా సంస్థ

చీఫ్ ఏజంట్లు: ఎస్. వి. రాఘుస్వామి అండ్ బ్రదర్సు,

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., సేలం.

మేము తయారుచేయునవి—

- డక్ బ్యాక్ వాటర్‌ప్రూఫులు

(రబ్బరుతోను, రబ్బరు లేకుండాను తయారుచేయబడినవి)

- ఆస్పత్రి పరికరములు

రబ్బరుగుడ్డ (ఆస్పత్రి పక్కగుడ్డలు), మంచుగడ్డ సంచులు, వేడినీళ్ల సంచులు, గాలి తలగడలు, గాలి దిండులు, గాలి కుషన్లు, సర్జికల్ చేతోడుగులు వగైరాలు.

ప్రయాణ వస్తువులు

హోల్డాలుల్సు, కిట్-సంచులు.

ఆహారాలు పెట్టుకునే సంచులు వగైరాలు.

Bengal Waterproof Works (1940) Ltd.

బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు (1940) లిమిటెడ్.

ఫ్యాక్టరీ, హెడ్డాఫీసు:-ఫనిహాటి, 24-పరగణాలు (బెంగాల్.)

కలకత్తా శాఖ దూరములు:-12, చౌరంగీ, 86 కాలేజీవీధి.

బొంబాయి బ్రాంచీలు:-377, హారకీ రోడ్డు (ఫోర్టు) బొంబాయి

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు

మా ఫ్రెంచి అర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు

వెల 100 రూ. 20/-లు.
20 రూ. 5/-లు.

పోస్టేజి, ప్యాకింగులకు రు 0-8-0 ల స్టాంపులు పంపిన నాంపిలు పంపబడును.

F-3(2-85)

FEDERAL INDIA CO,
(Photo Dept.) No. 233, Lahore

తపనామి (స్ప్రినోఫేజి)

అనేకమంది సిలిల్ సర్జనులచేతను ఐ. ఎం. ఎస్. ఆఫీసర్లచేతను పెత్తురు బరీక్ష చేయబడినతరువాత అన్ని రకముల మలేరియా జ్వరములకు 'క్వినైను' బదులుగా వాడవచ్చునని రుజువు కాబడియున్నది.

శర్మన్ మెడికల్ హౌస్, లుధియానా
SHARMAN MEDICAL HOUSE,
LUDHIANA (Pb.)



ఫ్రాంక్ రాస్ & కో లిమిటెడ్, కలకత్తా.

Allenburys

FOODS · FEEDERS
RUSKS
HALIBORANGE
CASTOR OIL
BYNIN AMARA

Allen & Hanburys Ltd.
(Incorporated in England)
Clive Buildings,
CALCUTTA

కాశ్మీర్
దగ్గులఅమోఘనివారిణి

రాయలసీమ క్షామనిధి

సర్ విజయగారు యెల్లుండి మదరాసు వస్తారు

లక్నో, ఆగస్టు 30:—

తాము గ్రాండ్ట్రంకు ఎక్స్‌ప్రెసులో 1943 సెప్టెంబరు 2వ మొదటి తేదీ బుధవారం నాడు సాయంకాలం మదరాసు చేరుతామని ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయగారు ప్రకటించారు.

వీరు అప్పటినుంచిన్నీ మదరాసులో పుకులాండ్స్ హోటేలులో వుంటారు. మదరాసు నగరవాసులు ఉదారభావంతో రాయలసీమక్షామనిధికి ధనము సాధ్యమైనన్నీ ధనమును తాము కృతజ్ఞతతో స్వీకరిస్తామనిన్నీ ధనమునిచ్చిన ప్రతి వ్యక్తి పేరున్ను పత్రికలలో ప్రకటించబడుననిన్నీ వీరు తెలియజేశారు.

ఆయుధాలను ధరించి తిరగగూడదు

మద్రాసు హైదరాబాదు, ఆగస్టు 29:—

1943 సెప్టెంబరు అక్టోబరు, నవంబరు నెలలలో హైదరాబాదు సంస్థానములో యెక్కడను కూడా సిక్కులు ఆరబ్బులు ప్రభుత్వోద్యోగులు తప్ప తక్కిన ప్రజలెవరున్ను ఆయుధాలను ధరించి వీధులలో తిరగగూడదు- అని నైజాము ప్రభుత్వమువారు వుత్తరువు చేశారు. ప్రజల రక్షణకొరకే యీ వుత్తరవు చేయబడెనని తెలిపింది.

డెన్మార్కులో జర్మను పరిపాలన

(1 వ పేజి తరువాయి)

కగు చాటునమాటున తప్పించుకొని స్వీడెనుకుపోయి యుండవచ్చును. డేనిషు యుద్ధనావలు కొన్ని తప్పించుకొని స్వీడెనులో గ్రాండ్ పోర్టులో లంగరు వేసెను. మూలోల్మరేవుకు కొన్ని వచ్చియున్నవి. ఇవి కడు దేశీయులను పౌరులకు కొందరిని యెక్కించుకొని వచ్చినవి.

డెన్మార్కు నుండి స్వీడెనుకు రాకపోకలు పూర్తిగ నిషేధించినట్లు స్వీడెను ప్రభుత్వము రేడియో ద్వారా ప్రకటించెను.

డెన్మార్కు నావికాదళ సాహసకార్య

కోపెన్ హాగన్ పట్టణముయొక్క రేవు ప్రదేశమును ఆక్రమించుకొను జర్మను సేనతో డేనిషు నావికాదళ సైనికులు చాలా సేపు పట్టుదలతో పోరుసలిపిరి. ఈ రీతిగా జర్మనులను నిలువరించుటవల్ల రేవులోనున్న కొన్ని యుద్ధనావలను డేనిషు నావికాదళాధిపతులు ధ్వంసము చేయుటకు వ్యవధిచిక్కెను. ఆరు డేనిషు యుద్ధనావలు మాత్రము ఫిరంగిబోట్ల సముదాయముతో స్వీడెను దేశపు మూలోల్మరేవును చేరుకొన్నట్లు స్వీడెనునుండి వచ్చిన వార్తలలోకలదు. డేనిషు యుద్ధనావ ఒక్కటియైనను జర్మనులచేతిలో పడలేదని స్వీడెనుకు పారిపోయివచ్చిన డేనిషు నావికాదళ యోధు లెరుకపరచిరి.

డెన్మార్కుకు జర్మను నావికాదళం

డెన్మార్కుకు ఒక జర్మను క్రూయిజరు మరి ఆరు జర్మను యుద్ధనావలువచ్చి ఆశ్రయం కు సముద్రములో లంగరు వేసినట్లు ఒక వార్తలోనున్నది.

తగాదా కారణం

డెన్మార్కు దేశపు శాసనావళిలో ఎచ్చటను మరణశిక్షకు తావులేదు. జర్మను సేనల కపకారముచేయు దేశీయులకు మరణశిక్ష విధించవలెనని జర్మను అధికారులు పట్టుపట్టిరి. ఒడెన్సీ పట్టణవాసులపై 10 లక్షల క్రౌనర్లు జరిమానా వేసి, అల్లరిముఠాను పట్టుకొనజాలనిచో, ఇకముం దల్లర్లు జరుగకుండ హామీ గానుండుటకై పురప్రముఖులను కొంతకాలము ఒప్పగించవలసినదని కోరిరి. ఇట్టి చర్యలకు ఆత్మగౌరవముగల డెన్మార్కు ప్రభుత్వము అంగీకరించలేదు. హిట్లరుతో సంప్రతించి రాగానే డెన్మార్కులోని జర్మను రాయబారియగు హెర్ వెర్నర్ బెస్టుగారు పైరీతిగా డెన్మార్కు ప్రభుత్వముతో తగాదా పెట్టుకొనెను.

డెన్మార్కు ప్రభుత్వ ప్రశంస

లండనులోని స్వతంత్ర డేనిషు కౌన్సిలు అధ్యక్షులగు క్రిస్టమ్ మోయలర్ గారు డెన్మార్కు ప్రభుత్వ ధైర్యసాహసములనట్లు వినుతించెను: "మూడు ఏళ్లుగా జర్మను దుష్పరిపాలన ఫలితంగా మా దేశంలో వారసన ఏవగింపు పుట్టినది. తిరుగుబాటు భావము క్రమేణ పెరిగినది. తమపట్ల దేశీయుల వ్యతిరేక భావమును అణచుటకై మరణశిక్షను ప్రవేశపెట్టవలెనని జర్మనులు బెదిరించిరి. డెన్మార్కు శాసనావళి ప్రకారం మరణశిక్షకు వీలులేదు కనుక జర్మను శాసనావళిని అమలుపరచవలెనని సిఫార్సుచేసిరి. ఈ కోరికను నిరాకరించెను. ఆ తర్వాత దేశములో సైనికశాసన మమలు పరచవలెనని జర్మనులు ఆదేశము పంపిరి. డెన్మార్కు ప్రభుత్వము మరల వలనుపడదని ప్రత్యుత్తరము పంపెను. నిర్భయమైన ఈ వైఖరి మాకందరికి గర్వకారణముగా నున్నది."

సత్యమూర్తి చిత్రపటావిష్కరణం

సి. రాజగోపాలాచారిగారి ఉపన్యాసం

మదరాసు, ఆగస్టు 30:—

కీ॥ శ్రీ॥ ఎస్. సత్యమూర్తిగారి చిత్రపటము తిరువళిక్కేణి బాలికా జాతీయపాఠశాల యందు నిన్న సాయంకాలం డా॥ పి. సుబ్బరాయనుగారు తెరచిరి. సి. రాజగోపాలాచారిగారు తదితరులు సత్యమూర్తిగార్ని ఉపన్యసించిరి.

సత్యమూర్తిగారు విడుదలయి ఆస్పత్రిలో చేరినపుడు వారితో "నేను చావకుండగా నున్నపుడు అధికారులు విడుదల చేసిరి." అని అనిరి. మన రాజకీయ నియమాలలో ప్రత్యర్థిని ఔదార్యం చూపమని కోరుటకు అవకాశం లేదు. జెయిళ్లలో యింకా కొందరు సత్యమూర్తివలెనే జబ్బుతో చావసిద్ధంగా నుండవచ్చును. జెయిలు వెలుపలనున్నవారు ఎట్టి రాజకీయ చర్యలు చేసినా జెయిలులో నున్నవారికి గౌరవభంగమని కొందరను కొందురు. కాని జెయిలులో నున్నవారు చావకుండా చూడవలసిన పూచీమనపైనుంది. బయటవారి చర్యవలన దేశానికి రాజకీయంగా ఏమినష్టం రాకూడదు. నాయకులయందు గుడ్డినమ్మకంతో పనిచేయకుండకూడదు. గాంధిగారు జెయిలులో ఏదో మంత్రం జరిపిస్తున్నారు. దానితో మనకు స్వరాజ్యం వస్తుందనుకోరాదు. జెయిలుకి పోవడమే వారిమంత్రం. వారిని బయటకు తెప్పించే బాధ్యత మనపైనలదు" అని చెప్పిరి.

బ్రిటనుకి వాగ్దానం చేయాలి

"ఇండియా రాజకీయసమస్య మూల బడేశం" అని బ్రిటిషు ప్రచారణశాఖమంత్రి అన్నదానికి జవాబుగా రాజగోపాలాచారిగారు అంటువలన బ్రిటిషు యుద్ధ ప్రయత్నానికి భంగం కలుగుననిరి.

"భారతీయులు యుద్ధానంతరం వరకు వేచియున్నచో ఇండియా అభివృద్ధి అనేక వందలయేండ్లు వెనుకబడును. కనుక భారతీయులే యిపుడు బ్రిటిషువారికి అధికారం యివ్వాలి-ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చినచో యుద్ధకృషికి లోటుండదని తెలపాలి. 1942 లో కన్న యిపుడు మిత్రమండలివారు ఎక్కువ విజయాలను బడసిరి. కనుక ఇండియాసమస్య పరిష్కరించుటకు భయపడవలకరలేదు. గాంధిగారు, నెహ్రూగారు సేను అందరం జపానుకి ప్రతికూలురమన్న విషయం సువిదితమే. కనుక అమెరికనులు గాని, బ్రిటిషువారుగాని భారతీయులవైఖరి కూర్చి సందేహపడ నవసరంలేదు." అని రాజగోపాలాచారిగారు తెలిపిరి.

మిగిల్చి అప్పివ్వు పద్ధతి

(1-వ పేజి తరువాయి)

కొన్ని మాటాలుగా ప్రచారకులు నియమింపబడెదరు. వీరు ఉద్యోగాధికారులైనా, అధికారులైనా, వారికిగల పలుకుబడినిబట్టి ఆ పనికి నిర్ణయింపబడుదురు. జాతీయ యుద్ధరంగములో పనిచేసేవారున్నూ తదితరులున్నూ వారికి తోడ్పడగలరు. ప్రతి రైతు న్నూ యుద్ధబుణమునకున్నూ డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లకున్నూ ద్రవ్యమును కొంతయివ్వవలసినదిగా యీ ప్రచారకులు ప్రబోధించి హెచ్చరించుచుందురు.

హెచ్చుపన్నులను విధించవలసిన సలహా

పన్నులకు శిస్తులకు హెచ్చించుటవల్ల కూడా ప్రజలవద్ద అధికంగాచేరిన ద్రవ్యాన్ని అన్యథా వినియోగం లేకుండా సర్కారువారే స్వాధీనపరచవచ్చునని ఒకసలహా సూచింపబడెను. ఈ హెచ్చు పన్నులద్వారా వసూలైన ద్రవ్యాన్ని యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యాలకు వినియోగించవచ్చును. వ్యవసాయదారుల ఆదాయములను బట్టి ఆదాయపు పన్నులను విధించి వసూలుచేయవచ్చును. కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వాలు ఆరీతిగా ద్రవ్యం వసూలుచేయవచ్చును. విలాసాల పన్ను విక్రయముల పన్ను కోస్టుఫీజు, స్టాంపులు ఎక్సయిజు రుసుములు వగైరా పన్నులను హెచ్చింపవచ్చును. ఏ రాష్ట్రములో సైనికుల కొత్త హెచ్చుపన్నులవల్ల సమకూర్చబడిన ద్రవ్యమైనను లేదా ప్రజలు తమంతతాము సమర్పించిన ద్రవ్యమైనను ఆయా రాష్ట్రీయ ప్రభుత్వము వసూలు చేయవలసిన నిర్ణీతమైన వంతు ప్రమాణమునకు జమకట్టబడును. అన్ని రాష్ట్రాలుకలిసి మొత్తముమీద రూ 100 కోట్లు పూర్తిగా సమకూర్చవలెను. కాని, యీ రీతిగా ఈ సంవత్సరం వసూలు చేయబడే మొత్తం గత సంవత్సరం యుద్ధ బుణముల క్రిందను పన్నులక్రిందను ఆయా రాష్ట్రములలో వసూలైన మొత్తమునకు మించిన అధిక మొత్తంగా ఉండవలెను.

ఈ నూతనోద్యమ విషయమై ఆయా రాష్ట్రీయ ప్రభుత్వములజవాబులు వచ్చుచున్నవి. సంయుక్త పరగణాలలో యీ ఉద్యమము ఈవరకే పూర్తిగా అమలు నందుంచబడి సాగింపబడుచున్నది. మదరాసు రాష్ట్రములో బాగానే ప్రారంభింపబడినది ఆయా రాష్ట్రాలలో పంటల కోతలు జరిగే మహా నూలు మాసాలు వేర్వేరుగా ఉండును కనుక ఆ యా ప్రాంతాలలో ఆ యా ఋతువుల యందే ఈ ఉద్యమము సాగింపబడును. అన్ని రాష్ట్రాలు బాగా ఏకీభవించి పనిచేస్తే యీ ఆర్థిక సంవత్సరం పూర్తియగుసరికి (మార్చి మాసాంతానికి) అనుకొన్న మొత్తం కంటె ఎక్కువ వసూలుచేయుటకే ప్రజలలోని అన్ని సంఘములవారును తోడ్పడి కృషిచేయవలెను. ఆవిధంగా చేయుటవల్ల ధరలు హెచ్చకుండా లగ్గియుండగలవు. యుద్ధానంతరం భారతదేశంలో అనేక నిర్మాణ కార్యక్రమములను సాగించి అధునిక నవనాగరిక రాజ్యాలతో సమానంగా ఉచ్చదశకు వచ్చునట్లుగా చేయుటకు ఇది యొక ప్రధానద్రవ్యాధారముగా ఏర్పడియుండగలదు. ఇటువంటి ద్రవ్యనిధిలో ప్రతిసామాన్య సంసారియున్నూ తనద్రవ్యమును పెట్టుబడిపెట్టిన వాడగును. ఆ రీతిగా ప్రజాసామాన్యముయొక్క ఆర్థికస్థితికి ఒక స్థిర సంబంధము ఏర్పడగలదు.

త్వరలో జపానుపై విజృంభణ

లార్డు మౌంట్ బాటను నియామకము. యొక్క పరమార్థము

న్యూయార్కు, ఆగస్టు 29:—

ఈ వారం యుద్ధమును సింహావలోకనము గావించుచు న్యూయార్కు టైమ్సు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

మొదట జర్మనీని, తరువాత జపానును ఓడించు వ్యూహరచనావిధానమును మిత్రమండలివారు రచనలంచుచుండిరి. ఇప్పుడు ఆసియా ఆగ్నేయప్రాంత సైన్యాధిపతి గా లార్డు లూయీ మౌంట్ బాటెనును నియమించుటవల్ల ఈ వ్యూహరచనా విధానము మారినట్లు నూతనలేమియు కానరావు. కాని మిత్రమండలివారి బలము జానాటికి పెరుగుచున్నదున అనుకొన్న దానికంటె ముందుగానే జపానుపై దెబ్బతీయు నవకాశము కలిగి యుండవచ్చును. మధ్యధరా విజయముల మూలకముగా యిదివరకు పశ్చిమమున పనిచేయుచుండిన బ్రిటిషు యుద్ధనావలను తూర్పుపంపబోలు కానవచ్చును. జపాను సామ్రాజ్యముపై గొప్పదాడి ప్రారంభమగు సమయమున లార్డులూయీ నిర్వహింపవలసిన పని చాలా ముఖ్యమైనదిగా నుండును. బర్మాను మరల జయించి చైనారంగములకు పట్టయిమార్గములను మరల తెరుచుట అతని కర్తవ్యమై యుండును. ఈ పని ఆయన జయప్రదముగా నిర్వహింపగలుగుచో చైనావారితో కలిసి జపానుపై విజృంభించుట సాధ్యమగును.

బర్మాను జయింపవలసినచో భూసేనలు, నౌకాదళములు, విమానదళములు కలిసి పనిచేయవలెనని స్పష్టమగుచున్నది. మిత్రమండలివారు రంగూన్, మాల్మీను, మార్తబన్ రేవులను పశపరుచుకొనుటకు ప్రయత్నింతురని తలపడ్డవను. ఈ ప్రయత్నములవల్లను, భారతదేశమునుండి పెట్టమార్గమున చేయు దండయాత్రవల్లను జపానువారికి దిగ్బంధన మేర్పడును.

వాషింగ్టను స్టార్

వాషింగ్టను స్టార్ పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

లార్డు మౌంటు బాటను నియామకము అందరికి అంగీకారముగా నున్నది. క్రొత్త సేనాధిపతి యోగ్యతల విషయమై ప్రజలు శ్రద్ధవహించుట సహజమే. కాని ఈ నియామకముయొక్క సైనిక ప్రాముఖ్యమేమనగా: జర్మనీవారి నోడించుటయే మిత్రమండలివారి మొదటి లక్ష్యము. ఈ ఉద్దేశ్యము మారలేదు అనుట. మిత్రమండలి వారిబలము బానుగా అభివృద్ధియగుటచే జర్మనీ పూర్తిగా ఓడిపోకముందే జపానువారిపై సమష్టిగా యుద్ధము ప్రారంభింపవీలగుచున్నది.

బాల్టిమూర్ సన్

జపానువారిపై గొప్ప విజృంభణము ప్రారంభమగునని ప్రకటనవల్ల స్పష్టమగుచున్నది బిశోపాదుర్గమును ఛేదించుటకు సమ్మెట పోట్లు జరగుసమయమునే జపానును అణచివేయుటకు త్వరగా కార్యపద్ధతులను నిర్ణయింపవీలగును. అని బాల్టిమూర్ సన్ పత్రిక వ్రాయుచున్నది.

సెంట్ లూయీ పోస్టు

లార్డుమౌంటు బాటను నియామకము జపానువారికి హెచ్చరికగానున్నది. తమపై జరుగుచున్న యుద్ధము యిక్కడుండి అరవకొరగా సాగింపబడునదని జపానువారు ఈ నియామకమువల్ల తెలిసికొనదగుదురు. జర్మనీ, ఇటలీలు మొదట ఓడిపోవుచో జపానును ఓడించుటకు బ్రిటిషువారి ఆయుధబలమంతయు అమెరికాకు తోడ్పడునని చక్కటిగా కాంగ్రెసుకు వాగ్దానము చేసియుండిరి. ఈ వాగ్దానమును నెరవేర్చుటకిది ప్రథమదెర్య.

ముందులక్ష్యము బర్మా

'ముందులక్ష్యము బర్మా' అను శీర్షికన న్యూయార్కు హెరల్డు ట్రిబ్యూన్ వ్రాయుచు న్యూయార్కు టైమ్సు వెలిబుచ్చిన భావములను వెలిబుచ్చుచున్నది.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్డుచేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీపేళ్లకవరుచో పంపబడును 1/12/- పంపిన పలితం నెలవారీ రు 2
పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ.

ఆరోగ్యమందిరము

నర్కసుమైదానము
గవర్నరుపేట — బెజవాడ.

ఈయుద్ధము ముగిసేవరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డా॥ ఆచంట లక్ష్మీపతి బి. ఏ., యం బి. సి. యం. భిషగ్రత్నగారు ఇచ్చట చికిత్సచేయగలరు. రోగులు నివసించుటకు చక్కని సదుపాయములుగలవు:

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ
లిమిటెడ్.,
43, హారిస్‌రోడ్డు మౌంటురోడ్డు, మద్రాసు.

ఇండియన్ బ్యాంకు
లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్‌ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, పైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాక్కం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందాచేయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30-6-43) రు. 27,57,336
రిజర్వు వగైరా నిధులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లనుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎ. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

మంచి తరుణం

గుడ్డ తునకలు

సిల్కు మిక్సు 333. దీనిలో సటిన్, సూటుగుడ్డలు, దిల్కీ ప్యాన్, అంకనాపా వగైరాలు క్రొత్త డిజైనులు కలవు. పొడవు 1¼ గజాలు మొదలు 10 గజాలవరకు నుండును. 100 పౌ॥ రు. 1200/- 50 పౌ॥ రు. 605/- 20 పౌ॥ రు. 248/- 10 పౌ॥ రు. 125.

సుపీరియర్ మిక్సు 444. ఇందులో సూటుగుడ్డలు, చొక్కాగుడ్డలు, పొప్లినులు, చారలు, కెర్కులు వగైరా. సైజు 2 మొదలు 10 గజాల వరకు నుండును. 100 పౌ॥ రు. 500/- 50 పౌ॥ రు. 260/- 20 పౌ॥ రు. 105/- 10 పౌ॥ రు. 55.

కాటన్ మిక్సు 666. ఇందులో సూటుగుడ్డలు, చొక్కాగుడ్డలు, లాంగుక్లాత్తు, జాలి, నూలు జంపకానాలు వగైరాలుండును. పొడవు 2 మొదలు 10 గజాలవరకు నుండును. 200 పౌ॥ రు. 500/- 100 పౌ॥ రు. 260/- 50 పౌ॥ రు. 135/- 20 పౌ॥ రు. 55.

ట్రేడ్ మిక్సు 777. ఇందులో జీన్, కాకి, చొక్కాగుడ్డలు, లాంగుక్లాత్తు, జాలి, నూలు జంపకానాలు వగైరా లుండును. పొడవు 1 మొదలు 5 గజాలవరకు నుండును. 200 పౌ॥ రు. 450/- 100 పౌ॥ రు. 280/- 50 పౌ॥ రు. 120/- 20 పౌ॥ రు. 50.

మరా:-ప్రతి ఆర్డరులోను 25% ఖరీదు అడ్వాన్సుగా పంపవలెను. మిగతా బాకీ వి. పి. లేక బ్యాంకు ద్వారా చెల్లింపవలెను. రేట్లన్నియు బొంబాయి ఎఫ్. ఒ. బి. అర్డర్లు సరకు స్టాకును బట్టియు, బజారు ధరల మార్పును బట్టియు అంగీకరింపబడును.

VERMA BROTHERS
G. Bldg. Ambewadi, Girgaon,
BOMBAY 4.

"లివరెక్స్"
పిల్లలకడుపులో బల్లవ్రాధికి

వాసువాంబ రెస్టారెంటు

బెంగుళూరురోడ్, బళ్లారి.

ప్రారంభమహోత్సవదినమునుండి బళ్లారి రసికులు తమ అపూర్వ ఆదరణను చూపు మన్నందులకు కృతజ్ఞుడను.

సి. కన్నయ్య, ప్రొప్రయిటరు.

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్‌ప్లనేడ్, - - మద్రాసు.

ఆరోగ్యముగా నుండి సౌశ్యములను గాపోట్టుకొనుడు

● ప్రతిరోజు వాటర్‌బరీస్ కాంపౌండును సేవించుడు మీ శరీరమును దృఢముగాను, ఆరోగ్యముగాను నుంచుకొనుడు. వాటర్‌బరీస్ సౌశ్యములు, చిట్టి, పొట్టి జబ్బులు రాకుండా చేయును. దానిలోని విటక్, మాల్టు సారములు మీ రక్తమును వృద్ధిచేయును. పనిపాటలకు తగిన దృఢకాయులనుగా నుంచును. మీరు కృశించువరకు నిరీక్షింపకుడు.....మీ ఆరోగ్యమును రక్షించుకొనుటకు నేటినుంచే వాటర్‌బరీస్‌ను సేవించుట ప్రారంభించుడు.

వాటర్‌బరీస్ కాంపౌండు

మిమ్ముల ఆరోగ్యవంతునిగా నుంచును.



మీరు సంతోషిస్తున్న ఆసు పనికి రాకపోతే?

చాలమంది మానవులు తమ జీవితసౌధం దృఢంగా వుందని అనుకుంటారు. కాని ఒకరోజున అది కర్మఫలంమూలంగా శిథిలమై పోతుంది. తనయొక్కయు, తనపైన ఆధారపడివున్నవారి యొక్కయు భాగ్యదశకు యేమాత్రం యేర్పాటు చేయలేకపోతిమే అని అపుడు పశ్చాత్తాపపడతారు. ఏంలాభం! వివేచనాపరులు తాము యౌవన దశలోనుండి ధనమార్జిస్తున్నప్పుడే భీమా చేసుకుంటారు. వృద్ధాప్యదశలో నిశ్చింతగా కాలం గడుపగలిగేటట్లుగాని తమకు అకాలమరణం సంప్రాప్తమైతే భార్యాబిడ్డలకు తగిన జీవనోపాధి కలిగేటట్లు గాని పాలిసీని తీసుకుంటారు. మీరు ఆవిధంగా వివేచన కలిగివుండాలంటే మా ప్రతినిధితో సంప్రదించండి. మీరు యెప్పుడుకోరితే అపుడు మీవద్దకు వింతోషంగా వస్తాడు మాకు వ్రాయండి.

జే. ఎం. అఖ్తానేగారు, మెనేజింగు డైరెక్టరు.

యూనియన్ లైఫ్

అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(సామ్రాట్టులకు సామాన్యమానవులకు అక్కరకు వచ్చు కంపెని)

హెడ్ ఆఫీసు: ఫోర్టు, బొంబాయి.

బ్రాంచీలు:-సూరట్, బరోడ, అహమ్మదాబాదు, రాజకోట, కరాచి, ధార్వార్, కొల్హాపూర్, నాగపూర్, మద్రాసు, కొలంబో. చీఫ్ ఏజన్సీస్:-కలకత్తా, అమరావతి, జాంషెడ్పూర్. ఇండియా, సిలోను, బ్రిటిష్ యీస్టు ఆఫ్రికా అంతటా ఏజన్సీలుకలవు. "యూనియన్ లైఫ్" పాలిసీలు హెచ్చుప్రీమియంలేకుండ, శత్రునష్టాలనుండి రక్షణయొసంగును.

మద్రాసుప్రెసిడెన్సీ అంతటను, పలుకుబడిగల ఏజంట్లు, ఆర్గనైజర్లు కావలెను

బ్రాంచి కార్యదర్శికి వ్రాయుడు:

యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
9, ఆర్మీనియన్ వీధి, వై. ఎం. ఐ. ఏ. బిల్డింగు, :: :: మద్రాసు.

సోలిసిటర్‌మార్కు అరవిందు ధోవతులు.

ప్రసిద్ధి కెక్కిన ఈ మార్కు ప్రతిఅరవిందు ధోవతి మీదా వుంటుంది

అందమునకును, చల్లదనమునకును ప్రసిద్ధి కెక్కినవి సన్నని నూలుతో తయారైన ఈ అరవిందు ధోవతులు వుతికిన కొలది మెత్తబడి చూచుటకు మనోహరముగా నుండును

అరవిందు మిల్సు లిమిటెడ్, కోయంబుత్తూరు.

AV. 3

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press,
7, Thambu Chetty St, Madras.